


16లో...


## నేడు జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలన : కలెక్టర్ ఎం హనుమంతరావు


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 30, డిసెంబర్ 2024 16 పేజీలు

2 లో..

# ఫీజుల నియంత్రణపై.. ఫోకస్

- కార్యాచరణ ప్రారంభించనున్న మంత్రివర్గ ఉప సంఘం
- ప్రభుత్వానికి నివేదించనున్న విద్యా కమిషన్
- ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేయనున్న మండల స్థాయి అధికారులు
- కేటగిరీల ప్రకారం ప్రైవేటు పాఠశాలల విభజన
- కార్యాచరణ అమలుకు అధికారులు చర్యలు

**పాఠశాలలపై విద్యాశాఖకే పూర్తి అధికారం**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) ప్రైవేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వము దృష్టిసారించింది. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం, అధికారులు నియంత్రణ చర్యలపై దృష్టి సారించారు. మంత్రివర్గ ఉప సంఘం కూడా ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని హామీ

రాష్ట్రంలో వేల సంఖ్యలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాల లు ఉన్నాయి. వీటితోపాటు కార్పొరేట్ విద్యాసంస్థలు కూడా ఉన్న సంగతి తెలిసిందే. ఇంజనీరింగ్ కోర్సులకు కూడా వసూలు చేయని స్థాయిలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో ఫీజులు వసూలు చేస్తున్నారని సర్వత్ర విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫీజుల నియంత్రణ చర్యలు చేపట్టేందుకు మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. ప్రైవేటు విద్యాసంస్థల నిర్వహణకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని సేకరించి నివేదికను రూపొందించి ప్రభుత్వానికి ఇచ్చింది.

కార్యాచరణ మాత్రం అమలు జరగలేదు. ఇకపై మండల స్థాయిలో విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో నిరంతరము ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేసేలా విద్యాశాఖ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. కళాశాలలను కూడా జిల్లా స్థాయి అధికారులు తనిఖీ చేయనున్నారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు, లెక్చరర్ లను నియమించి విద్యా బోధన చేయాలి. కానీ చాలా చోట్ల అర్హత లేని వారిని నియమించి తక్కువ వేతనాలను చెల్లిస్తూ విద్యాబోధన చేయిస్తున్న విషయాన్ని విద్యాశాఖ ఉన్నత అధికారులు గుర్తించారు. అంతేకాకుండా నోటు పుస్తకాలు, యూనిఫామ్, టై , బూట్లు తదితర మెటీరియల్ కూడా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో పెద్ద మొత్తంలో ఫీజు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తుండడంతో విద్యాశాఖ పరిస్థితులను సమీక్షించి నజర్ పెట్టింది. పలు లోపాలు చోటు చేసుకోవడంతో సవరించే పనిలో విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ ఆదేశానుసారం పక్కా కార్యాచరణతో ముందుకు సాగేందుకు సిద్ధమయ్యారు.



2 లో..

# అధికారుల నిర్వాకం.. సాంకేతిక.. తప్పిదం

- -దరఖాస్తులు ఒక చోట ... జాబితాలు మరోచోట
- -చేయి జారనున్న ప్రభుత్వ ప్రోత్సాహం
- -కలగానే మిగలనున్న సొంతింటి కల
- -అయోమయంలో లబ్ధిదారులు

భువనగిరి, ప్రభాతవార్త : అధికారులు చేసిన నిర్లక్ష్య నిర్వాకంతో అనేకమంది లబ్ధిదారులకు సొంతింటి కల కలగానే మిగిలిపోయే పరిస్థితులు జిల్లాలో కనిపి స్తున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిలువ నీడ లేని నిరుపేదలను అక్కున చేర్చుకుని ఇందిరమ్మ పథకంలో సొంతింటిని నిర్మించాలనే బృహత్కర లక్ష్యంతో గృహ నిర్మాణ పథకం అమలుకు అంకురార్పణ చేసిన అధికారులు చేసిన తప్పిదాలతో సొంతింటి కళ అందని ద్రాక్షలాగానే మిగిలి పోనుంది. అధికారులు చేసిన నిర్లక్ష్యం పుణ్య మా అంటూ ప్రజాపాలనలో ధరఖాస్తులు ఒక చోట చేసుకుంటే ఆ గ్రామాలకు సంబంధం లేకుండా మరో గ్రామా లలో రచించిన జాబితాలు పేర్లు ప్రత్యక్షం కావడంతో తమ గోడు ఎవరికి చెప్పు కోవాలో ఎటూ పాలు పోని స్థితిలో కొట్టు మిట్లాడుతు న్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద గత సంవత్సరం ఆగష్టు 08,09,10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా 34,451 లబ్ధిదారుల నుంచి ధరఖాస్తులను స్వీకరించగా వీటిలో 24,291 మందిని అర్హులుగా గుర్తించి తొలుత ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్‌లు అందించారు. ఇండ్లు మంజూరైందన్న ధీమాతో జిల్లాలో



- -చాకచక్యంగా వ్యవహరించిన దేవస్థాన యంత్రాంగం
- -కొంత సేపు దేవస్థాన ఆవరణలో ఉద్రిక్తత

# క్యూలైన్ గ్రిల్‌లో ఇరుక్కున్న.. బాలుడి తల

యాదగిరిగుట్ట డిసెంబర్ 29 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనార్థం వచ్చిన భక్తులు ఉదయం 150 రూ. ప్రత్యేక క్యూ లైన్ లో వేచి ఉన్న సమయంలో క్యూ లైన్లలో ఐరన్ గ్రిల్స్‌లో బాలుడు తల ఇరుకొని సంఘటన యాదగిరిగుట్ట కొండపైన చోటుచేసుకుంది.. వివరాల్లోకెళ్తే బోడుప్పల్ చెందిన భక్తులు ఆదివారం ఉదయం శ్రీస్వామి వారి దర్శనార్థమై వచ్చారు. దర్శనముకై రూ.150 టిక్కెట్ తీసుకుని క్యూలైన్‌లో వేచి ఉన్న సమయంలో దయాకర్ అనే 6 సంవత్సరాలు గల బాలుడు ప్రమాదవశాత్తు ఐరన్ గ్రిల్స్‌లో తలపెట్టడంతో తల ఇరుక్కుని పోయింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది, ఆలయ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి బాలుని తల ఐరన్ గ్రిల్స్ నుంచి నుంచి బయటికి తీశారు. దీంతో దేవస్థాన ఆవరణంలోకొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణ నెలకొనగా బాలుని తల బయటకు తీయడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

# ఫీజుల నియంత్రణపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర విద్యా కమిషన్ నివేదిక సమర్పించేందుకు చర్యలు తీసుకుంటుంది. త్వరలో నివేదికను అందజేయనుంది. అందుకే ముందుగా ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యాశాఖ అధికారులు చర్చించారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా ఫీజులను నియంత్రించేందుకు అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నారు. ఇకనుంచి తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారుల సిఫారసుల మేరకు ఫీజులను నిర్ణయించాల్సి ఉంటుంది. మండల స్థాయిలో విద్యాశాఖ అధికారి పాఠశాలలను తనిఖీ చేసి లోపాలు ఉంటే సవరించే చర్యలు చేపడతారు. ఎల్కేజీ నుండి మొదలుకొని ఉన్నత విద్య వరకు ప్రైవేటు విద్యాసంస్థల్లో పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేయటాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తున్నారు. అన్ని కోణాల నుండి పరిశీలించిన ప్రభుత్వము అధికారులు నియంత్రణపై ఫోకస్ పెట్టి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. కొన్ని పాఠశాలల్లో సౌకర్యాలు సక్రమంగా ఉండటం లేదు. అనుభవంతో కూడిన అర్హత కలిగిన ఉపాధ్యాయులు కూడా లేకపోవడం అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో ప్రైవేటు పాఠశాలలను ఆడిట్ పరిధిలోకి తేవాలని భావిస్తున్నారు. ఫీజుల విషయంలో షరతులు కూడా విధించనున్నారు. రాష్ట్ర విద్యా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక పంపిన తర్వాత వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఫీజుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. ఇప్పటినుంచి అధికారులు అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించి ముందుకు సాగేందుకు సిద్ధమవుతున్నారు. అన్ని ప్రైవేటు పాఠశాలలను ఒకేలా పరిగణలోకి తీసుకోవద్దని పరిస్థితులకు అనుగుణంగా ఫీజులు పెంచుకోవడానికి అవకాశం ఇవ్వాలని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వాదిస్తున్నాయి. ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసే లోపు ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వంతో చర్చించేందుకు సన్నద్ధమవుతుంది. నూతన కోర్సులు ప్రవేశపెట్టడం అందుకు అనుగుణంగా లెక్చరర్స్, ఉపాధ్యాయులను నియమించడం వారు ఎక్కువ వేతనాలను డిమాండ్ చేయడం తదితర సమస్యలు తమను వెంటాడుతున్నాయని ఈ క్రమంలోనే ఫీజులు పెంచుకునే అవకాశం ఇవ్వాలని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు కోరుతున్నాయి. ఇది ఇలా ఉండగా ఈ సంవత్సరం సెప్టెంబర్ 11న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్ గా మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత మంత్రివర్గ ఉప సంఘం సమావేశం కాలేదు. వచ్చే విద్యా సంవత్సరం నుండి కట్టుదిట్టంగా ఫీజులను నియంత్రించేందుకు మంత్రివర్గ ఉప సంఘం చర్యలు తీసుకోనుంది. ఫీజుల నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు 2016 సెప్టెంబర్ 19న తీర్పునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని కమిటీలకు మాత్రమే ఫీజులను నియంత్రించే అధికారం ఉందని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వం ఆచార్య తిరుపతిరావు చైర్మన్ గా కమిటీ వేసింది. ఫీజుల నియంత్రణకు సంబంధించి సదరు కమిటీ 2017 డిసెంబర్లో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. 10 శాతం మించకుండా ఏటా ఫీజులు పెంచుకోవచ్చని కమిటీ పేర్కొంది. గత ప్రభుత్వం ఈ నివేదికను బహిర్గతం చేయలేదు. ఈ క్రమంలో గత ప్రభుత్వం పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని 2022 ఏప్రిల్ లో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించింది. కాగా తిరుపతిరావు కమిటీ సూచించిన వారసులపై ప్రభుత్వము నిర్ణయాన్ని ప్రకటించలేదు. ప్రస్తుతం రాష్ట్ర విద్యాశాఖ అధికారులు నివేదిక ప్రభుత్వానికి పంపిన మీదటే మంత్రివర్గ ఉప సంఘం ఫీజుల నియంత్రణపై నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ప్రతి సంవత్సరం ఫీజులను 15 పెంచేందుకు అవకాశం ఇవ్వాలని లేని పక్షంలో న్యాయ పోరాటం చేస్తామని అంటున్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి వినతిపత్రం అందజేస్తామని అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే న్యాయపోరాటం చేస్తా మంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఫీజులో నియంత్రణ విషయంలో ప్రభుత్వము గట్టి పట్టుదలతో ఉండ గా ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా అంతే పట్టుదలతో ఉన్నాయి.

# అధికారుల నిర్వాకం ... సాంకేతిక తప్పిదం

(మొదటి పేజీ తరువాయి..)

అనేక మంది తమ పెంకుటిళ్లను సైతం కూల్చివేసుకుని సొంతింటిని నిర్మించే పనులను ప్రారంభించుకున్నారు. ఇదిలా ఉండగా... బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 35ను రద్దు చేస్తూ నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం డిశంబర్ 31, 2023న జీవో నెంబర్ 48 ద్వారా గృహలక్ష్మీ పథకానికి మంగళం పాడింది. ప్రొసీడింగ్ తీసుకుని ఇండ్లు నిర్మాణంలో ప్రారంభించుకున్న లబ్ధిదారుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్నంచందంగా తయారైంది. కాగా ... నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం డిశంబర్ 28 నుంచి జనవరి 06 వరకు ఆరు గ్యారెంటీల స్కీముల అమలులో భాగంగా నిర్వహించిన ప్రజాపాలనలో భాగంగా గృహలక్ష్మీ పథకం కింద మంజూరు పత్రాలు పొందిన తిరిగి ఇండ్ల నిర్మాణాల కోసం ధరఖాస్తులు చేసుకున్నా వారి సొంతింటి కళ కళగానే మిగిలిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇటీవల గ్రామాల్లో సర్వే చేస్తున్న ఇంటింటి సర్వేలో అధికారులు చేసిన తప్పిదాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తునేఉన్నాయి. ధరఖాస్తులు చేసుకున్నది ఒక చోట అయితే జాబితాల్లో ప్రత్యేకమైన సంఘటనలను లబ్దిదారులు జీర్ణించుకోలేక తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. యాదాద్రి జిల్లా గుండాల మండలం తుర్కలాపావురం గ్రామంలోని నిలువ నీడ లేని నిరుపేదల లబ్ధిదారుడు అయిన చింటి వెంకటేష్ ప్రజాపాలనలో భాగంగా ఇండ్ల మంజూరు కోసం అప్లికేషన్ నెంబర్.207463/3618701, అదే గ్రామానికి చెందిన సురిగెల శ్రావణి సైతం ప్రజా పాలనలో అప్లికేషన్ నెంబర్ 207463/3607244 ద్వారా ధరఖాస్తులు చేసుకుంటే ఇదే మండలంలోని నూనెగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ప్రత్యక్షమయ్యాయి. ఈ విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న తన్నతమ తెలియజేయాలని, మండల అధ్యక్షులకు మోర పెట్టుకున్నా ప్రస్తుతం సవరణ చేసేఅవకాశం లేదని అధికారులు చేతులు దులుపుకున్నారని బాధితులు వాపోతున్నారు. ఇదే పరిస్థితి జిల్లా పరిధిలోని అనేక గ్రామాల్లో చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. డిశంబర్ 28 నిర్వహించిన ప్రజాపాలనలో భాగంగా జిల్లాలో 1,93,782 మంది ఇండ్ల నిర్మాణాల కోసం ధరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గృహలక్ష్మీ పథకంలో ప్రొసీడింగ్ తీసుకుని ఉన్న పాత ఇండ్లను కూల్చివేసుకుని ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించుకున్న లబ్ధిదారుల గోడును పరిష్కరించేలా ఎలా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటారో స్పష్టత ఇవ్వడంతో పాటు ధరఖాస్తులు ఒక చోట, జాబితాలు మరో ఉన్న లబ్ధిదారుల గందరగోళన పరిస్థితులను పరిష్కరించేందుకు ఏ మేరకు చొరవ చూపుతారో వేచిచూడాల్సిందే.

# యాదాద్రి దేవస్థాన ఘాట్‌రోడ్డులో తప్పిన పెనుప్రమాదం

## -బస్సు కారు ఎదురు ఎదురుగా ఢీ




యాదగిరిగుట్ట డిసెంబర్ 29 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ ఘాట్ రోడ్‌లో పెను ప్రమాదం తప్పింది. కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్‌లో కారు, ఆర్టీసీ బస్సు ఎదురు ఎదురుగా ఢీకొన్నాయి. బస్సులో ప్రయాణికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది .. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలానికి వెంటనే చేరుకున్న ఆలయ ఈవో భాస్కరరావు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా సంఘటన స్థలానికి చేరుకున్న ఆలయ ఎస్పీఎఫ్ఏ ఎస్ఐ రాజయ్య వాహనాలను కొండపైకి తరలించారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు సమాచారం.



# వైకుంఠ ఏకాదశి మహోత్సవాల వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

## -పర్ణశాలలో జరిగే తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన ఈవో రమాదేవి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో జరిగే వైకుంఠ ఏకాదశి మహోత్సవాల వాల్‌పోస్టర్లను భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి, ఆలయ సిబ్బంది ఆదివారం ఆవిష్కరించారు. పర్ణశాలలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో భాగంగా జనవరి 9న పర్ణశాలలో పవిత్ర గోదావరి నదిలో జరిగే స్వామి వారి తెప్పోత్సవం, 10వ తారీఖు ఉదయం స్వామి వారి ఉత్తరద్వార దర్శనంకు భక్తులను ఆహ్వానిస్తూ ఈ గోడపత్రికలను ఆవిష్కరించారు. వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు పర్ణశాలలో జరుగుతున్న తీరు భక్తులందరికి తెలియజేసే విధంగా అన్ని గ్రామాల్లో ఈ వాల్‌పోస్టర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పర్ణశాలలో జరిగే స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనానికి విచ్చేసి శ్రీసీతారామచంద్రస్వామి వారి కృపకు పాత్రులవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రావణ్‌కుమార్, భవాని రామకృష్ణ, కిషోర్, పర్ణశాల ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీముత్యాలమ్మ జాతర పనులు ముమ్మరం

## -ఆలయ పరిసర ప్రాంతాలను, ఏర్పాట్లను పరిశీలించిన దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్‌కుమార్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవ ఏర్పాట్లు ఆలయ కమిటీ ముమ్మర పరిచింది. 03.02.2025 నుంచి 11.02.2025 వరకు 9 రోజుల పాటు అమ్మవారి 23వ జాతర నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను భక్తులకు సదుపాయాలను కల్పించే విధంగా పనులను ముమ్మర పరిచింది. ఇదిలా ఉండగా ... దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ ఆదివారం ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని జాతరకు వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జాతర 9 రోజులు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల కళావేదిక వద్ద పరిసరాలు పరిశుభ్రం చేసే పనులను తహసిల్దార్ ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం బాత్‌రూంలో టాయిల్స్ ఏర్పాటు చేయుట, నీటి సదుపాయం కోసం పైపులైన్ ఏర్పాటు, ఆలయ సమీపంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ వద్ద బాత్‌రూంలకు కావాల్సిన నీటి వసతి, బస్టాండ్‌ను రంగులతో అలంకరించే పనులు ముమ్మర పరచాలని, దుకాణ సముదాయాల ఏర్పాట్ల కోసం కేటాయించిన స్థలాన్ని శుభ్రపరచాలని ఆయన తగు సూచనలు, సలహాలు చేశారు. జాతర విజయవంతం చేయుటకు ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందిస్తానని ఆలయ కమిటీకు ఆయన హామీ ఇచ్చారు. ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేసి ఆలయ కమిటీని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, స్టీరింగ్ కమిటీ సభ్యుడు కెల్లా వేణుగోపాల్, ముసలి రాంబాబు, కోర్సా అశోక్‌కుమార్, తాళ్ళపూడి నాగేశ్వరరావు, పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జమిలి పేరుతో రాష్ట్రాల హక్కులను హరించే కుట్ర

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 29:*

జమిలి ఎన్నికల పేరుతో మోడీ ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించే కుట్ర చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివారం అనుముల సిపిఐఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంటులో అమిత్ షా రాజ్యాంగ నేత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవహేళన చేశారని తక్షణమే మంత్రివర్గం నుండి బర్తరపు చేయాలని డిమాండ్ చేశారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ఒకే పన్ను పేరుతో ఏక చత్రాధిపత్యం కొనసాగించాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేశారని 44 కార్మిక చట్టాలు నాలుగు కోడులుగా కుదించి కార్మిక హక్కులు కాలరాసారని ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని, రైతు భరోసా వెంటనే రైతులకు అందించాలని, ఇప్పుడు చేపడుతున్న ఇంటి సర్వేలో అధికారులచే గ్రామ సభలు నిర్వహించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. అటవీ భూములకు హక్కు పత్రాలు కలిగిన రైతులకు భూమాతలో వెంటనే పట్టాదార్ పాస్ పుస్తకం అందించాలని డిమాండ్ చేశారు. హాలియాలో 48 సర్వే నెంబర్లు ఉన్న పేదలకు తక్షణమే ఇంటి పట్టాలు అందించి డ్రైనేజీ, కరెంటు, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కూన్ రెడ్డి నాగిరెడ్డి, మండల కార్యదర్శి అవుతా సైదులు, మండల కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి వెంకటేశ్వర్లు, పొదిల వెంకన్న, కారంపూడి ధనమ్మ, కోరే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

*పెద్దవూర, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*



దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని సామాజికవేత్త మిట్టపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నీమానాయక్ తండాలో ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ మండలాధ్యక్షులు దేగవత్ జగన్ నాయక్ అధ్యక్షతన నిర్వహిస్తున్న దేవాలయాలకు దూపదీప నైవేద్యం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మిట్టపల్లి శ్రీనివాస్, ఫౌండేషన్ ఫౌండర్, ప్రసిడెంట్ అనుముల నవీన్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మిట్టపల్లి మాట్లాడుతూ దేవాలయాలు బాగుంటేనే దేశం బాగుంటుందని, తద్వారా ప్రజలంతా బాగుంటారని అన్నారు. దూప దీప నైవేద్యాలకు నోచుకొని దేవాలయాలను ఎంచుకుని వాటికి పునర్ వైభవం తేవాలనుకోవడం నిజంగా గొప్ప విషయమని, ఇంతటి గొప్ప సంకల్పానికి పూనుకున్న ధర్మ రక్ష ఫౌండేషన్ అధ్యక్షులు అనుముల నవీన్ కుమార్ హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. పూల్యతండాలో నెలకొని ఉన్న దైవం శ్రీశ్రీ కిచ్యసాద్ స్వామి వారు మహిమాన్వితులని మీ క్షేత్రం మరింత గొప్పగా వెలగాలని అందుకు ధర్మ రక్ష ఫౌండేషన్ తరపున, నా తరపున ఎల్లవేళలా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మరక్ష ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పాల్తి శంకర్ నాయక్, సభ్యులు చిట్టిమల్ల సరేష్, పూజారి రమావత్ తరుణ్ తేజ్, మాజీ సర్పంచ్ రమావత్ సీతారాం నాయక్, దేవాలయ చైర్మన్ రమావత్ మోతీరాం నాయక్, రమావత్ లక్ష్మానాయక్, రమావత స్వామి నాయక్, రమావత్ శ్రీను నాయక్, బాణావత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామి మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగ రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 29:*

అనుముల మండలం పంగమనుకుంట తండాలో శ్రీ దత్తాత్రేయ స్వామి మొదటి వార్షికోత్సవంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు బుసిరెడ్డి పాండురంగారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ నెల్లికల్ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, మాజీ సొసైటీ కోపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, నందికొండ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ ఆదాసు విక్రమ్, మెగావత్ నెహ్రూ నాయక్, మెగావత్ కృష్ణారావు, భజ్యా నాయక్, మోతిలాల్ నాయక్, సుక్యా నాయక్, రవి నాయక్, బాబు నాయక్, రాందాస్, రత్న నాయక్, బిచ్యా నాయక్, అంజి నాయక్, రంగా నాయక్, ముని నాయక్, సక్రు నాయక్, మురళి, బ్రహ్మాం, గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి, పోలోజు రమేష్ చారి, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, పాశం శ్రీనివాస రెడ్డి మరియు పంగవానికుంట తండా మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆదిత్య కేర్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 29:** హాలియా పట్టణంలోని ఆదిత్య కేర్ హాస్పిటల్ లో డాక్టర్ నులక రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మందికి రోగులకు షుగర్, బిపి, కొలెస్ట్రాల్, ఈసీజీ, డయాబెటిస్, థైరాయిడ్, నరాల బల హీనత వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. 150 మంది రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ నులక రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వైద్య పరీక్షలను చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేని నిరు పేదలకు పలు రకాల టెస్టులను ఉచితంగా చేశామన్నారు. ప్రజలు ప్రబలు తున్న రోగాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాను 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిక్కల ధనుంజయ్ రెడ్డి, చెన్ను వీరారెడ్డి, రాజిరెడ్డి, మధు, నాగేష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి ఆలయంలో నరసింహ హోమం

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 29:*



హాలియాలోని స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస వ్రత పూజల్లో భాగంగా ఆదివారం అష్టాక్షరి సహిత సుధర్శణ నరసింహ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం జనవరి 11వ తేదీ వరకు ప్రతిరోజు మూలమంత్ర హోమం నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి గోవర్ధన రాఘవాచార్యులు తెలిపారు. ఆదివారం భగవతారాధన, తీర్థ ప్రసాద గోష్టి, నిత్య పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలను భక్తులచే నిర్వహించారు. కార్యక్రమంలో పీత వెంకటేశ్వరరాజు, పోలా శ్రీధర్, భాగ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి, శోభారాణి, రమణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

*చండూరు,డిసెంబర్29,ప్రభాతవార్త:*



పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చండూరు మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఎన్.వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం..చండూరు మున్సి పాలిటీకి చెందిన దోటి యాదయ్య భార్య దోటి వెంకటమ్మ భూ వివాదాలు,ఆర్థిక సమస్య లతో మానసికంగా బాధపడుతూ శనివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.మృతురాలి భర్త దోటి యాదయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### గంజాయి చాక్లెట్లను స్వాధీనం

నలుగురు మహిళలు, ఇద్దరు పురుషులు అరెస్ట్



**కోదాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** ఒరిస్సా రాష్ట్రం నుండి హైదరాబాద్కు అక్రమంగా తరలిస్తున్న గంజాయి చాక్లెట్లను పట్టుకున్న సంఘటన మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్ వద్ద ఆదివారం చోటుచేసుకుంది. ఎక్సైజ్ శంకర్ తెలిపిన ప్రకారం మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్డు వద్ద ఎక్సైజ్ పోలీసులు భువనేశ్వర్ నుండి హైదరాబాద్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో తరలిస్తున్న గంజాయి చాక్లెట్లు లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి కి సంబంధించిన 25 చాక్లెట్ ప్యాకెట్లలో వెయ్యి చాక్లెట్ ఉన్నట్లు గుర్తించి ఒరిస్సా కు చెందిన పురుషులు నలుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు .అనిల్ కుమార్, రాజనీషి, బాంకింగ్ చంద్రషి,మామిత నాయక్, సంజీ భాని డివ్వారి, జాన్ నాయక్ లను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు

### దేవాలయంలో దొంగతనం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

*మాడుగులపల్లి, డిసెంబర్ 29 ప్రభాత వార్త*



డిసెంబర్ 28 తారీఖు శనివారం నాడు, మధ్యరాత్రి, మాడ్గులపల్లి మండలం లోని పెద్దదేవులపల్లి గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు గుడి తాళాలు పగుల గొట్టి 4 జతల బంగారు పుస్తెలు, 4 గ్రాములు, వెండి, మెట్టెలు5 తులాలు, మైక్ అంప్లి ప్లేయర్, మూడు వేల రూపాయల నగదు అపహారణకు గురైనట్లు . ఆలయ పూజారి తిరుమల జగన్మోహనా చార్యులు ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. నల్గొండ నుంచి వచ్చిన క్లూస్ టీం వారు దొంగతనం జరిగిన ప్రదేశాన్ని సందర్శించి, దొంగ తనం కు సంబందించిన ఆధారాలను సేకరించినట్లు, దొంగతనం చేసినది ఎవరు, అనే మిగతా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని మాడుగులపల్లి ఏఎస్ఐ జాఫర్ తెలిపారు.



# నర్సరీల్లో మొక్కల పెంపకం

### అందుబాటులో లేని విత్తనాలు
### ఇబ్బందులు పడుతున్న కార్యదర్శులు



**నడిగూడెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త** వచ్చే వన మహోత్సవానికి గాను గ్రామాల్లో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కల పెంపకానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మొక్కలను పెంచుతున్న సంగతి తెలిసిందే. గ్రామాల్లో ప్రభుత్వ భూములలో నర్సరీలను ఏర్పాటు చేశారు. సంచుల్లో మట్టి నింపి సిద్ధంగా ఉంచారు. అధికారులు కూడా ఎప్పటికీ అప్పుడు నర్సరీలను పర్యవేక్షిస్తున్నారు. విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో కార్యదర్శులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేశారు. వివిధ రకాల మొక్కలను పెంచుతున్నారు. ప్రభుత్వం విత్తనాల కొనుగోలుకు నిధులు మంజూరు చేయక పోవడంతో కార్యదర్శులు విత్తనాలను కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు సొంత ఖర్చులు పెట్టుకున్న కార్యదర్శులు విత్తనాలను కూడా కొనుగోలు చేయాలంటే వారిపై ఆర్థిక భారం పడుతుంది. అధికారులు కూడా కార్యదర్శులు విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఏమి చేయాలో కార్యదర్శులకు పాలు పోవడం లేదు. అధికారులు మాత్రం విత్తనాలను సంచుల్లో నింపి మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలని కార్యదర్శులను ఆదేశిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో పదివేల మొక్కలు, మరి కొన్ని గ్రామాల్లో 40 వేల మొక్కలు పెంచేలా అధికారులు నిర్ణయించారు. వివిధ రకాల విత్తనాలను కొనుగోలు చేయాలంటే కార్యదర్శులపై అధిక భారం పడనుంది. ఎలా కొనుగోలు చేయాలి అర్థం కాక మొక్కల పెంపకం ముందుకు సాగడం లేదు. విత్తనాలు కొనుగోలు చేయాలంటే ఎక్కువ ఖర్చు అవుతుంది. ఇప్పటికే అప్పుల పాలైన కార్యదర్శులు విత్తనాల కొనుగోలుకు వెనక పటు బడుతున్నారు. గ్రామ పంచాయతీలలో నిధుల కొరత కారణంగా సమస్యలు ఏర్పడుతున్నాయి. పది నెలలుగా గ్రామపంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్న నేపథ్యంలో నిధుల కొరత కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. కార్యదర్శులు తమ వంతు కర్తవ్యం గా పనులు పూర్తి చేస్తున్నప్పటికీ రోజు రోజుకు భారం పెరుగుతుండడంతో అర్థం కాని పరిస్థితుల్లో అయోమయం చెందుతున్నారు. నర్సరీలో మొక్కలను జూన్ నాటికి సిద్ధం చేసి ఉంచాలి. ఆలస్యమైతే అనుకున్న సమయానికి మొక్కలను సిద్ధం చేయలేరు. ప్రభుత్వము పరిస్థితులను అర్థం చేసుకొని విత్తనాల కొనుగోలుకు నిధులు మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### తాజా మాజీ సర్పంచుల డిమాండ్

*నడిగూడెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

పదవీకాలంలో గ్రామాల్లో చేపట్టి పూర్తిచేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక తాజా మాజీ సర్పంచులు ఎదురుచూస్తున్నారు. పదవి కాలం ముగిసి పది మాసాలు గడిచింది. అంతకుముందు నుంచే బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు చేపట్టగా నేటికీ వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిరోజులుగా పెండింగ్ బిల్లులు చెల్లించాలని తాజా మాజీ సర్పంచులు ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో ముందస్తుగా తాజా మాజీ సర్పంచ్ లను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టారు. శాసనసభలో ప్రభుత్వము పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ముందుగా పది లక్షల రూపాయల లోపు ఉన్న బిల్లులను చెల్లిస్తామని ఆ తర్వాత మిగిలినవి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే బిల్లులు చెల్లించాలని తాజా మాజీలు డిమాండ్ చేస్తున్నారు. రోజురోజుకు తీసుకున్న అప్పులకు వడ్డీ పెరుగుతుండడంతో అర్థం కాక తాజా మాజీలు అయోమయంలో పడ్డారు. ఇది ఇలా ఉండగా పది మాసాలుగా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న నేపథ్యంలో ప్రభుత్వము నిధులు కేటాయించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే జనవరిలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో కొత్త పాలకవర్గాలు ఏర్పడనున్నందున ఈ లోపే పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తాజా మాజీ సర్పంచులు డిమాండ్ చేస్తున్నారు.

# నల్లగొండ సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామిరెడ్డి



**అనంతగిరి డిసెంబర్ 29 ప్రభాతవార్త:** ఈ నెల 30న నల్లగొండలో జరగనున్న సీపీఐ బహిరంగ సభ విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామిరెడ్డి మండల ప్రజలకు పిలుపునిచ్చారు.ఆదివారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజల నిత్యవసరాల ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తుందన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని ధ్వంసం చేయడం కోసమే ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశాన్ని తెరమీదకు తీసుకువచ్చిందన్నారు.సీపీఐ జమిలి ఎన్నిక బిల్లును వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు.భారత స్వాతంత్ర్యోద్యమం,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, వేలాది ఎకరాల భూమి పేదలకు భూమి పంచడంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని అన్నారు.వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ కోసం ప్రాణా లర్పించిన త్యాగధనుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. నిరుపేదలకు ఇళ్లు,రేషనకార్డులు,పింఛన్లు దక్కే వరకు పేదల పక్షాన నిలబడి వీరోచిత పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర సీపీఐ అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ప్రభుత్వా న్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణారెడ్డి,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సూపర్ చెక్

*నడిగూడెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త*



మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల యాప్ వివరాల నమోదు సర్వే పై సూపర్ చెక్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నడిగూడెం ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ తెలిపారు.ఆదివారం నడిగూడెం గ్రామంలో 14 ఇండ్ల వివరాలను సూపర్ చెక్ చేసామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేసిన వివరాలు పై రెండవ విడతగా సూపర్ చెక్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల యాప్ లో నమోదు అయిన వివరాలపై సూపర్ చెక్ నిర్వహిస్తామన్నారు. సర్వే పూర్తి చేసిన నేపథ్యంలో సూపర్ చెక్ కొనసాగుతుందన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి సమగ్ర సమాచారాన్ని సేకరించి యాప్ లో నమోదు చేశామన్నారు. సర్వే పకడ్బందీగా నిర్వహించామన్నారు.

# కొనసాగుతున్న ధనుర్మాస వేడుకలు

*నడిగూడెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

మండలంలో పలు ఆలయాలలో ధనుర్మాస వేడుకలు కొనసాగుతున్నాయి. ఈ నెల 16న ప్రారంభమైన ధరలు మాస వేడుకలు జనవరి 14న గోదాదేవి కళ్యాణంతో ముగియనున్నాయి. స్థానిక శ్రీ కోదండ రామ స్వామి, సిరిపురం, వేణుగోపాలపురం, రత్నవరం టై తదితర గ్రామాలలోని ఆలయాలలో వేకువజామున భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, చక్రధరా చార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. రోజుకో పా శరం చదివి వినిపిస్తున్నారు. గోదాదేవికి పండ్లు, గాజులు, చీరలు నైవేద్యంగా సమర్పిస్తున్నారు. కోరిన కోరికలు తీరాలని అమ్మవారిని వేడుకుంటున్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## కోదాడ వార్త



# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

*మునగాల డిసెంబర్ 29 ప్రభాతవార్త*



శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా జరుపుకోవాలని అన్నారు. ఈ వేడుకల పేరుతో అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ప్రజా జీవనానికి ఎలాంటి ఆటంకం వాటిల్లకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. డిసెంబర్ 31 రాత్రి 1 గంట సమయం దాటి బయటికి వస్తే చర్యలు తప్పవు అన్నారు. యువత అల్లర్లు చేసి కేసుల పాలు కావొద్దు అన్నారు. భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ప్రవర్తించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు

# సైబర్ నేరగాలతో ప్రజలు అప్రమతంగా ఉండాలి

### నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి
### గుడిపల్లి ఎస్ఐ డి. నరసింహులు



**పెద్ద అడిశర్లపల్లి 29 డిసెంబర్ ప్రభాతవార్త:** నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపే సైబర్ ఫ్రాడ్ లింక్లపై మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి, నూతన సంవత్సర వేడుకలను మండలంలోని ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని గుడిపల్లి ఎస్ఐ డి.నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పండుగలు, నూతన సంవత్సర వేడుకలకు ముందు సైబర్ నేరగాళ్లు శుభా కాంక్షలు, బహుమతుల కోసం లింక్లను సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లలో లేదా సందేశాల ద్వారా పంచుకోవడం ద్వారా సైబర్ మోసాలకు పాల్పడవచ్చు.ఈ రకమైన లింక్లో మాల్వేర్ ఉండవచ్చు. ఈ లింక్పై క్లిక్ చేయడం ద్వారా మన ఫోన్ లేదా కంప్యూటర్ మాల్వేర్ బారిన పడుతుంది దాని ద్వారా ఎవరైనా ఎలాంటి సైబర్ మోసానికి గురయ్యే అవకాశం ఉంది. గ్రీటింగ్లు, బహుమతులకు సంబంధించిన నకిలీ లింక్లపై క్లిక్ చేయకూడదని ఆయన అన్నారు, సైబర్ మోసానికి గురైనచో 1930 నెంబర్ కి కాల్ చేయండి లేదా ఋఋ://ఋఋఋ.౧ లో వెంటనే ఫిర్యాదు చేయండి మరియు సమీప పోలీస్ స్టేషన్ కుడా నేరుగా పిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు,

# నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న బుసిరెడ్డి

**పెద్దవూర, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కర్నాటి వినోద్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఆపద్బాంధవుడు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు తిరుమలగిరి సాగర మండల మాజీ వైస్ ఎంపీపీ ఎడవెల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ నెల్లికల్ సర్పంచ్ సమ్మి జనార్ధన్రెడ్డి, మాజీ సొసైటీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, నందికొండ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ ఆదాసు జ్యోతి విక్రం, పల్రెడ్డి లక్ష్మారెడ్డి, కేవీబీఆర్ యువసేన నాయకులు రవీందర్ రెడ్డి, ఉదయ్ కిరణ్, మేకల అనిల్, డైమండ్ బ్రదర్స్, కోటి యాదవ్, సైదులు, సక్రు నాయక్, నెల్లికల్ బ్రహ్మం, మురళి, గజ్జల నాగార్జునరెడ్డి, ఇస్రం లింగస్వామి, పోలోజు రమేష్ చారి, కూన్ రెడ్డి సంతోష్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అభిలాష్ నాయక్ జన్మదిన వేడుకలు

*డిండి, డిసెంబర్ 29, ప్రభాతవార్త*



డిండి మండల కేంద్రంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కుమారుడు నేనావత్ అభిలాష్ నాయక్ జన్మదిన వేడుకలను మండల యువజన విభాగం అధ్యక్షులు గడ్డమీది సాయి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ప్రైమరీ హెల్త్ సెంటర్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోల వెంకటేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్ వావిళ్ళ సాలయ్య, పొలం లక్ష్మణ్, మందుల పోషాలు, ఖాదర్, ఉమ్మర్, కలీం, ఖయ్యుమ్, రఘుమారెడ్డి, బాలయ్య, సాయిబాబు, కిట్టు పాల్గొన్నారు.

## ఘనంగా రాగ్య నాయక్ 23వ వర్ధంతి

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 29:*



హాలియా మున్సిపాలిటీ ప్రధాన సెంటర్లో మాజీ దివంగత నేత ధీరావతు రాగ్యనాయక్ 23వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎస్టీసెల్ సాగర్ నియోజకవర్గం అధ్యక్షులు సభావటు పాండు నాయక అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంగోతు భగవాన్ నాయక్ లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాగ్య నాయక్ పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేవా సంఘం సాగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధనావతు భాస్కర్ నాయక్, గౌని రాజా రమేష్ యాదవ్, సుధాకర్ రెడ్డి, చెరుపల్లి ముత్యాలు, మిట్టపల్లి శ్రీనివాస్, పొదిలి కృష్ణ, బంజారా నాయకులు సక్రనాయక , ప్రసాద్ నాయక్, చందు నాయక్ , మోతిలాల్, కృష్ణ నాయక్, నరేష్ , చైతన్య, వెంపటి శ్రీనివాస్, అలుగుల రమణారెడ్డి, నామిని సుధాకర్, నకిరేకంటి సైదులు, బాబుద్దిన్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై వాహనదారులు జాగ్రత్తగా నడపాలి

*నార్కట్‌పల్లి,డిసెంబర్ 29 ప్రభాతవార్త*



రోడ్డుపై వాహనాలు నడిపే వారు కాస్త జాగ్రత్తగా తమ వాహనాలను నడపాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ గౌడ్ అన్నారు. శనివారం రాత్రి నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వానరం మృతి చెందడంతో గమనించిన ఆయన వనరానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు, చెట్లు లేక ఆహారం దొరకక రోడ్లపైకి వస్తున్న వన్యప్రాణులను కాపాడాల్సిన అవసరం మనందిరికీ ఉందని ఆయన అన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కృషితో నాంపల్లి మండలం అభివృద్ధిపథంలోకి

### ...మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి



*నాంపల్లి,డిసెంబర్29,ప్రభాతవార్త:*

మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కృషితో నాంపల్లి మండలం అభివృద్ధిపథంలో దూసుకుపోతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ప్రజాపాలనలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగియాని, అందులో భాగంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించి అన్నివిధాలుగా అభివృద్ధి చేయడంలో కృషి చేస్తున్నారు. నాంపల్లి మండలానికి అనేక అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయని తెలిపారు.నాంపల్లి పట్టణంలో నాలుగు లైన్ల రోడ్లు,డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ పనులకు 32.5 కోట్లు ,సుంకిశాల ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి వయా ముష్టిపల్లి సాగర్ హైవేకు 14 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని,ఇడికుడా నుండి సుంకిశాల వయా నాంపల్లి ఇరువైపులా సైడ్ డ్రైన్స్‌కు 21 కోట్లు,ఇడికుడా నుండి ముష్టిపల్లి వరకు బ్రిడ్జిల నిర్మాణానికి 17 కోట్లు,ఆర్‌అండ్‌బి రోడ్లకు మొత్తం 109.5 కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.అదేవిదంగా పిఆర్‌రోడ్లు చిట్టెంపాడు,తిరుమలగిరి సిఆర్‌ఆర్ 2.80కోట్లు,గట్టుమల్లేపల్లి టూ తుమ్మలపల్లికి 2.60 కోట్లు,కేతేపల్లి టూ తిరుమలగిరి 1.5,సుంకిశాల ఆర్‌అండ్‌బి రోడ్డు టూ బిటి పురం సిఆర్‌ఆర్ 1.35 కోట్లు నిధులతో రోడ్డు పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు.పంచాయతీ రాజ్ రోడ్లకు మొత్తం 10.85 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో మండలంలో సిసిరోడ్లు,అంగన్వాడీ,జిపి బిల్డింగ్‌కు 2.20 కోట్లు, సిడిఎఫ్ ఎమ్మెల్యే నిధులత నుండి నీటి సరఫరా, బ్యాలెన్స్ భవనాల పనులు మోడల్ స్కూల్ కిచెన్ షెడ్ పనులకు 1కోటి,ఎంపి నిధులనుండి స్ట్రీట్ లైట్స్‌కు 9లక్షల నిధులు కేటాయించినట్లు,,సబ్ స్టేషన్‌లు, మరమ్మత్తులు కొత్త లైన్లు,ట్రాన్స్‌ఫార్మర్‌ల లూజ్ లైనులు తదితర విద్యుత్ సంబందిత సమస్యల కోసం14.5 కోట్ల నిధులు, అదేవిదంగా మన ఊరు మనబడి కోసం మండలం లో 3కోట్లు కేటాయించి నాంపల్లి మండలంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు,అంతేకాకుండా సిఎంఆర్ చెక్కులు 5947500,ఎల్వోసి 10లక్షలు మంజూరు చేయడం జరిగిందని రవీందర్‌రెడ్డి తెలిపారు.ఈ సంవత్సర కాలంలో మండల అభివృద్ధి పనుల కోసం మొత్తం 141,83,47,500 నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇవేకాకుండా పలు అభివృద్ధి పనులు ఎమ్మెల్యే చొరవతో వేగవంతంగా జరుగు తున్నాయని తెలిపారు.మండల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు, అభిమానుల తరుపున ,ప్రజలతరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కత్తి రవీందర్‌రెడ్డి అన్నారు.

## నల్గొండ క్లబ్ సేవలు ప్రశంస నీయం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

*నల్గొండ ప్రభాతవార్త డిసెంబర్ 29*

నల్లగొండ క్లబ్ ఆధ్వర్యంలో ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఈరోజు ఉదయం క్లబ్ ఆవరణంలో పెద్ద ఎత్తున మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ....ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ నల్గొండ క్లబ్ పట్టణంలోనే కాకుండా రాష్ట్రంలోనే ఒక ఆదర్శ క్లబ్ గా గుర్తింపు పొందడం క్లబ్ సభ్యులందరికీ గర్వకారణమని అదే విధంగా వారు చేస్తున్న వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు ఎంతో ఆదర్శప్రాయంగా ఉన్నాయని ఈరోజు నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరం వందల మంది ప్రాణాలను కాపాడగలుగుతున్నారని క్లబ్ కు తన వంతు సహాయ సహకార ఎల్లవేళలా ఉంటాయని తెలియజేస్తూ క్లబ్ పెద్దలు గోలి అమరేందర్ రెడ్డి చల్ల వెంకటరమణ మేనేజింగ్ కమిటీ కి ప్రత్యేక అభినంద నలు తెలియజేశారు విశిష్ట అతిధులు మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ మాట్లాడుతూ పేద ప్రజలకు అత్యవసరంగా అవసరం పడే రక్తాన్ని ఉచితంగా అందజేయాలని క్లబ్ సభ్యుల ఆలోచన అభినందనీయమని తెలిపారు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నల్గొండ పట్టణంలోని 66 సంవత్స రాల నుండి అంచలంచెలుగా అభివృద్ధి చెందుతూ ఒక సుందరమైన ప్రదేశంగా క్లబ్ సభ్యులకే కాకుండా ఫ్యామిలీ మెంబర్స్ కి అవసరం అనుకునే స్విమ్మింగ్ పూల్ ఫ్యామిలీ రెస్టారెంట్ షటిల్ కోర్టు వాకింగ్ ట్రాక్ చక్కటి పార్కు ఏర్పాటు చేయడం సామాజిక సేవ చేయడం అభినందనీయమని వారికి మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు ఈ సందర్భంగా 100 వ సారి రక్తదానం చేసిన



నల్గొండ క్లబ్ మేనేజింగ్ కమిటీ మెంబర్ కొప్పుల సుధాకర్ రెడ్డి ని ముఖ్య అతిథులు శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు రక్తదానం చేసిన 105 మంది డోనర్స్ కి అతిథుల చేత ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దలు ఎం గోన రెడ్డి క్లబ్ కార్యవర్గ సభ్యులు ట్రెజరర్ వి ప్రభాకర్ రెడ్డి సత్యనారాయణ వెంకన్న .కె ముత్యం రెడ్డి బి వెంకట్ రెడ్డి లక్ష్మీనారాయణ రాంబాబు ఎం యాదగిరి ఎం మధుసూదన్ రెడ్డి ఏ రాజలింగం పి వెంకటేశ్వర్లు స్థానిక కౌన్సిలర్లు వి వెంకట్ రెడ్డి ఎం నవీన్ గౌడ్ రెడ్ క్రాస్ ట్రెజరర్ ఎం శ్రీనివాస్ రెడ్డి రక్త దాతలు ఎన్ వేణుగోపాల్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి వి భూపతి రెడ్డి రామలింగం శివ నరేందర్ శ్రీలత సాయినిచ్చుల సుధా కే శేఖర్ రవీందర్ రెడ్డి శేఖర్ రెడ్డి రంగారెడ్డి శ్రవణ్ శర్మ లక్ష్మణ్ వెంకట్ రెడ్డి నాగరాజు రామకృష్ణారెడ్డి అంజయ్య గౌడ్ పట్టణ ప్రముఖులు క్లబ్ సభ్యులు రెడ్ సభ్యులు వివిధ స్వచ్ఛంద సంస్థలు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*కొండమల్లేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

కొండమల్లేపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల సి సెక్షన్ 2009 10 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని జనప్రియ గార్డెన్ లో ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200910 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ తోటి స్నేహితులతో కలిసి వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను పిలిచి స్వాగతించి పూలదండలు, శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేసి గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 15 సంవత్సరాల తర్వాత మేము స్నేహితులందరము కలిసి చదువుకున్న పాఠశాలలో గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం పాత రోజులను సంతోషకరమైన, బాధాకరమైన, విషయాలను, గుర్తుచేసుకొని మాట్లాడుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.సరిగ్గా 15 ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు.విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యా బుద్ధులు నేర్పిన గురువులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జగపతిరావు, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు యాదగిరి, ఈదయ్య, పాండరయ్య, గంగాధర్, బక్కయ్య, పెద్దన్న నాటి ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. సుమారు 81 మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని వారి ముఖాల్లో వెలుగులు నిండాయి.ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డ్రీమ్ హోమ్ డిజైనర్ అండ్ ప్లానర్ ముహమ్మద్ ఫయాజ్, కొండమీది శంకర్, నేతాళ్ళ నాగరాజు, పవన్ నరందాస్, కొత్తగొల్ల నరసింహ, కిరణ్, మల్లేష్, అంజి, నస్రీన్, శ్వేత మాధవి తదితర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు



## నిరుద్యోగ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని రాణించాలి

### ....జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు వంగవీటి రామారావు

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 29, ప్రభాత్ప వార్త :*

నిరుద్యోగ విద్యార్థులు గ్రంథాల యాలను సద్వినియోగం చేసు కోని రాణించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారా వు అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్లో ఉన్న గ్రంథాలయంలో చదువుకొని ఉద్యోగాలు పొందిన విద్యార్థులను ఆయన ప్రత్యే కంగా అభినందించి సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాలకు లుగా ఉన్న వారిలా కాకుండా ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఉద్యోగ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న నోటిఫికేషన్లకు అనుగుణంగా చదువుకు నేందుకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



సహకారంతో జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో ఏర్పాటు చేస్తున్నామని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని శ్రద్ధగా చదువుకొని విజేతలుగా మారి ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని కోరారు, హుజూర్ నగర్ లో సరికొత్త హంగులతో పూర్తి కావస్తున్న నూతన భవనంలో గ్రంధాల యం త్వరలోనే ప్రారంభి స్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించినటు వంటి 22 మంది ఉద్యోగాలు పొందిన యువకులను ఆయన శాలువాలతో సన్మానించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, లైబ్రేరియన్ శ్రీధర్ రెడ్డి, లైబ్రరీ విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 30వ తేదీన (రేపు) దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని దేశంలోని 10 వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని ఈరోజు స్థానిక సిపిఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు బూర వెంకటేశ్వర్లు ఎం సి పి ఐ జిల్లా కార్యదర్శి నజీర్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసం వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పార్లమెంటులో అంబేద్కర్ అవమానపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రిని వెంటనే భర్తులకు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై దుర్మార్గంగా



మాట్లాడిన హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యల నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాల్లో ప్రజాసా ్వమికవాదులు అభ్యుదయవాదులు వామపక్ష వాదులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాద ్గిరిరావు,ములకలపల్లి రాములు,కోట గోపి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కునుకుంట్ల సైదులు,పిడమర్తి భరత్, సిపిఐ సీనియర్ నాయకులు దంతాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జయంతి ఉత్సవాల విజయవంతం సందర్భంగా చందన్ కార్యక్రమం.

*రాజపేట డిసెంబర్ 29 ప్రభాతవార్త*

రాజపేట పట్టణ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఆదివారం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో చందన్ కార్యక్రమం జరుపుకున్నారు. రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయులు రాపోలు రామచంద్రారెడ్డి అంజన దంపతులు 18 సంవత్సరాల పాటు శ్రీమద్భగవద్గీత ఉత్సవాలు సాంప్రదాయంగా విజవంతం అయినందుకు రాజపేట పట్టణ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులతో చందన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సంతోషం, గ్రామాభివృద్ధి కోసం నిర్వహించిన గీతా జయంతి ఉత్సవాలు గ్రామానికి ఎంతో ఖ్యాతిని తెచ్చాయన్నారు. మొదటగా ఉప్పల పెద్ద పోచయ్య 18 సంవత్సరాలు ఘనంగా నిర్వహించగా ఆయన కోరిక మేరకు రాపోలు రామచంద్రారెడ్డి మరో 18 సంవత్సరాలు గీతా జయంతి ఉత్సవాలు జరిపారు. తిరిగి అట్టి బాధ్యతను మరో 18 సంవత్సరాలు మూడవసారి జరిపించాలని కోరుతూ రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ కు అప్ప గించారు. అందుకోసం రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు, శ్రీ రామకృష్ణ



సాయి మందిరం అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ట్రస్టు సభ్యులు సహకరిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి అంజన దంపతులను సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. అంతకుముందు ఆలయంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ అష్టోత్తర పూజలు నిర్వహించి ఆశీర్వచనం చేశారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఘనంగా వ్రత కల్ప పూజ

*రాజాపేట డిసెంబర్ 29 ప్రభాతవార్త*

రాజపేట మండలం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ అతి చేరువలోనున్న రఘునాథపురం లో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పర్వదినాన్ని పునస్కరించుకొని ఆలయ అర్చకులు రఘునాథచార్యులు ప్రభాత వేళ తిరుప్పావై సేవా కాలం శ్రీ గోదాదేవి అమ్మవారి వ్రత ప్నర్వ మార్గాలి పశురాల పఠనం శ్రీ గోదా రంగనాథ స్వామి వారికి అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు వైష్ణవ



సాంప్రదాయరీతిలో ఘనంగా నిర్వహించారు అనంతరం నైవేద్య నివేదనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పణ చేశారు ఈ కార్యక్రమంలో రఘునాథపురం తో పాటు చిన్న గౌరాయపల్లి సాది వెల్లి గౌరాయపల్లి గ్రామాల మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి అమ్మవారి సేవలో తరించారు

## గ్రామీణ వైద్యుల జిల్లా అధ్యక్షున్ని సన్మానించిన ధరణి హాస్పిటల్ యజమాన్యం

*తుర్కపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని శ్రీ పలుగుల మైసమ్మ దేవాలయం ఆవరణలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య దంపతులను నాగారం శ్రీ ధరణి హాస్పిటల్ యజమాన్యం ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్చాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిసికే నర్సింగరావు ,గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, ధరణి హాస్పిటల్ సీఈవో కర్ణాకర్, మార్కెటింగ్ మేనేజర్ రవి, దయాకర్, శ్రీనివాస్ ,మహేష్, తదితరులు పాల్గొన్నారు ్చ



## మృతుని కుటుంబానికి రంగ నరేష్ గౌడ్ సాయం.

*రాజపేట డిసెంబర్ 29 ప్రభాతవార్త*

రాజాపేట మండలం ..పాముకుంట గ్రా్నమ లో ఇటీవల మరణించిన కొలనుపాక రవి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయ ుకులు రంగ నరేష్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు . ఈకార్యక్రమంలో రంగ వీరా స్వామి కొలనుపాక వెంకట్నార్సు షరీఫ్ గణేష్ తదిత ్రులుపాల్గొన్నారు...ఈ సందర్భంగా రంగ నరేష్ గౌడ్ ను పలువురు అభినందించారు.

## మృతుడి కుటుంబానికి జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ఆర్థిక సాయం

*రాజాపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త*



రాజపేట మండలంలోని జాల గ్రామానికి చెందిన దొబ్బల బొందుగుల మల్లయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ సభ్యులు మృతుని కుటు ంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొన్యాల మల్లారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధమల్ల నరసింహులు, ఠాకూర్ ఉపేందర్ సింగ్, మొగిలి వెంకటయ్య, గుర్రాల బాల కనకయ్య, చెవిటి ప్రభాకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చాలా మైసమ్మ తల్లి ఫౌండేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు

## మృతుని కుటుంబానికి మేమున్నాం ఫౌండేషన్ సాయం

*రాజపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

రాజపేట మండలం జాల గ్రామానికి చెందిన దొబ్బల(బొందుగుల ) మల్లయ్య మరణించగా ఆదివారం ఆ కుటుంబానికి మేమున్నాం ఫౌండేషన్ తరపున 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.

## జయంతి ఉత్సవాల విజయవంతం సందర్భంగా చందన్ కార్యక్రమం.

*రాజపేట డిసెంబర్ 29 ప్రభాతవార్త*

రాజపేట పట్టణ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఆదివారం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో చందన్ కార్యక్రమం జరుపుకున్నారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్రారెడ్డి అంజన దంపతులు 18 సంవత్సరాల పాటు శ్రీమద్భగవద్గీత ఉత్సవాలు సాంప్రదాయంగా విజవంతం అయినందుకు రాజపేట పట్టణ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులతో చందన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సంతోషం, గ్రామాభివృద్ధి కోసం నిర్వహించిన గీతా జయంతి ఉత్సవాలు గ్రామానికి ఎంతో ఖ్యాతిని తెచ్చాయన్నారు. మొదటగా ఉప్పల పెద్ద పోచయ్య 18 సంవత్సరాలు ఘనంగా నిర్వహించగా ఆయన కోరిక మేరకు రాపోలు రామచంద్రారెడ్డి మరో 18 సంవత్సరాలు గీతా జయంతి ఉత్సవాలు జరిపారు. తిరిగి అట్టి బాధ్యతను మరో 18 సంవత్సరాలు మూడవసారి జరిపించాలని కోరుతూ రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ కు అప్పగించారు. అందుకోసం రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు, శ్రీ రామకృష్ణ సాయి మందిరం అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ట్రస్టు సభ్యులు సహకరిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి అంజన దంపతులను సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. అంతకుముందు ఆలయంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ అష్టోత్తర పూజలు నిర్వహించి ఆశీర్వచనం చేశారు.

## శ్రీ రఘునాథ మార్కండేయ సంఘం అధ్యక్షునిగా బాలరాజు.

*రాజాపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

రాజపేట మండలం రఘునాథపురం శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా బింగి బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా ఆడెపు సత్యనారాయణ బింగి నగేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ నేత కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయనున్నట్లు చెప్పారు.



## మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

నార్కట్‌పల్లి,డిసెంబర్ 29 ప్రభాతవార్త



మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి గ్రామ పంచాయితీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్య క్షుడు చింతపల్లి బయ్యన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామపంచాయితీ కార్మికుల జేఏసి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామ పంచాయితీ టోకెన్ సమ్మె సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన సమ్మెలో పాల్గొని మాట్లాడారు.చాలీచాలని వేతనాలతో అర్ధ ఆకలితో కార్మికులు పిచేస్తున్నారని నెల నెలకు వేతనాలు రాకుండా పెండింగ్లో వేతనాలు ఉండడం వల్ల ఇల్లు గడవని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కారంకై అసెంబ్లీఓ చర్చించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో అధ్యక్షుడు మంద ఎల్లయ్య, నాయకులు కల్లూరి యాదగిరి, చెరుకు పెద్దులు, కొప్పు శ్రవణ్, దండు రవి, బొల్లెద్దు సైదులు, దండు నాగరాజు, మాదగోని సైదులు, గంధం కృష్ణ, కురం యాదయ్య, ఎటుకూరు ఎల్లమ్మ, కొత్తూరు శంకరమ్మ, మంద మల్లమ్మ, లింగాల యశోద, దండు ఈదమ్మ, రమణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి పదవీ విరమణ మహోత్సవంలో పాల్గొని దైద

నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 29



నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లక్ష్మి నారాయణరెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు బాణాల రాంరెడ్డి పదవి విరమణ మహోత్స వంలో పాల్గొని వారి ఆత్మీయ కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత విద్యారత్న పురస్కారం

నార్కట్‌పల్లి,డిసెంబర్ 29 ప్రభాతవార్త



మండలంలోని యల్లారెడ్డిగూడెంకు చెందిన శ్రీ కృష్ణవేణి హై స్కూల్ , అంజలి మట్ట యల్లయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డా॥మట్ట చెన్నయ్యగౌడ్ విద్యా మరియుఉ సామాజిక సేవా కార్యక్రమాలలో చేస్తున్న కృషిని గుర్తించిన పుడమి సాహితి వేదిక , తెలంగాణ మానవ హక్కుల ప్రజాపరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించిన ఆరో వార్షికోత్సవంలో భారత విద్యారత్న పురస్కారంను పద్మశ్రీ వనజీవి రామయ్య చేతుల మీదుగా బహుకరించారు.ఈ అవార్డు తన బాధ్యతలను మరింతగా పెంచిందని చెన్నయ్య అన్నారు.తమ ట్రస్ట్ ద్వారా వచ్చే విద్యా సంవత్సరం మరికొంత మంది తల్లి తండ్రి లేని విద్యార్థులకు తమ పాఠశాలలో ఉచిత విద్యను అందిస్తామని అన్నారు.

## అమావాస్య సందర్భంగా మహా అన్నప్రసాదం

నార్కట్‌పల్లి,డిసెంబర్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా నేడు మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నారని ఆలయ కమిటి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి అమావాస్య రోజు స్వామి వారికి ప్రత్యేక అభిషేకములు, అలంకారాలను , పూజార్చనలు నిర్వహించిన అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మహానైవేద్యాన్ని భక్తులకు అన్నప్రసాదంగా అందించనున్నామని తెలిపారు.ఇటువంటి కార్యక్రమానికి తమ వంతు సమయ సహకారాలు అందించాలనుకునే భక్తులు ఆలయ కమిటి సభ్యులను సంప్రదించాలని మహాఅన్నప్రసాదం కార్యక్రమ నిర్వాహకులు గడగోజు సత్యనారాయణ తెలిపారు.

## పట్టాభిరామాలయంలో సామూహిక సుదర్శన హోమం

నార్కట్‌పల్లి,డిసెంబర్ 29 ప్రభాతవార్త



మండలంలోని మాంద్ర కక్కిరేణి శివారులోని స్వర్ణగిరి శ్రీశ్రీ పట్టాభి సీతా రామచంద్రాలయంలో ధనుర్మాసం శనిత్రయోదశి సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు ఉత్తరపల్లి మణికంఠాచార్యులు, పౌరోహితులు ఉత్తరపల్లి నర్సింహాచార్యులు , ఆలయ వ్యవస్థాపకులు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతుల ఆధ్వర్యంలో సామూహిక సుదర్శన హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.పట్టణ కేంద్రానికి చెందిన వడ్డెగోని నర్సింహ్మ నాగమణి దంపతులు, కుటుంబ సమేతంగా కార్యక్రమంలో పాల్గొని హక్షమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో గణపతి పూజా, పుణ్యాహవాచనం, నవగ్రహ మండపారాధన, శ్రీశ్రీ సీతారామ అభిషేకములు, అష్టోత్తర శతనామావళి పూజ, ఆంజనేయ స్వామి సింధూర పంచామృతాభిషేకములు మరియు సుదర్శన చక్ర హోమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో గట్టోజు విక్రమ్, మూసోజు నవీన్ శర్మ, చొల్లేటి పవన్ కుమార్, కొత్తపేట నర్సింహ్మ, గురిజ రాములు, కుమ్మరికుంట్ల రాకేష్, యాట వెంకన్న, ప్రజ్ఞాపురం సత్తయ్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిటి రోడ్డు మంజూరు చేయాలి

నార్కట్‌పల్లి,డిసెంబర్ 29 ప్రభాతవార్త

మోత్కూరు పిడుబ్బుడి రోడ్డు నుండి హైదరాబాదు విజయవాడ జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ పోతినేనిపల్లి, ఏ.పి.లింగోటం మదుగా బిటి రోడ్డు మంజూరు చేయాలని అక్షర వెలుగు సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు భీంపాక సైదులు ప్రభుత్వాన్ని కోరారు.రెండు గ్రామాల మధ్య గ్రానైట్, స్టోన్ క్రషర్ మిషన్లు ఉండడం వల్ల నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయని ఇందువల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వాహనాల కాలుష్యం వలన శ్వాస సంబంధిత వ్యాధుల కూడా ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.బిటి రోడ్డు నిర్మాణంతో ఆయా వాహనాలు గ్రామాల మధ్య నుండి కాకుండా నేరుగా జాతీయ రహదారికి చేరుకోవచ్చు అని అన్నారు.

## నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపే సైబర్ ఫ్రాడ్ లింక్‌లపై అప్రమత్తంగా ఉండండి

**పెద్దవూర, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** రాబోయే పండుగలు, నూతన సంవత్సర వేడుకలకు ముందు సైబర్ నేరగాళ్ళు, బహుమతుల కోసం లింక్‌లను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో లేదా సందేశాల ద్వారా పంచుకోవడం ద్వారా సైబర్ మోసాలకు పాల్పడవచ్చు. ఈ రకమైన లింక్‌లలో మాల్వేర్ ఉండవచ్చు. ఈ లింక్‌పై క్లిక్ చేయడం ద్వారా మన ఫోన్ లేద కంప్యూటర్ మాల్వేర్ భారిన పడుతుంది. దాని ద్వారా



ఎలాంటి సైబర్ మోసానికి గురయ్యే అవకాశం ఉంది. గ్రీటింగ్‌లు, బహుమతులకు సంబంధించిన నకిలీ లింక్‌లపై క్లిక్ చేయకూడదు. ఏదైనా సైబర్ మోసానికి గురైనచో 1930 నెంబర్‌కి కాల్ చేయండి లేదా హెచ్‌టీటీపీఎస్ః సైబర్‌క్రైం.గౌవ్.ఇన్‌లో వెంటనే ఫిర్యాదు చేయండి. సమీప పోలీస్‌స్టేషన్‌లో కూడా నేరుగా ఫిర్యాదు చేయవచ్చని ఎస్ఐ వీరబాబు తెలిపారు.




## మురళీ మృతదేహానికి సీపీఎం నాయకుల నివాళి

చిట్యాల రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ సభ్యుడు కామ్రేడ్ రుద్రారపు మురళీ మృతి చెందగా ఆదివారం ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు కార్యకర్తగా కడవరకు పనిచేసిన మురళి అకాల మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో ఆపార్టీ మండల నాయకులు అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, మెట్టు నరసింహ, మెట్టు పరమేష్, నెల్లికంటి నర్సింహ, ఐతరాజు నర్సింహ, పంది నరేష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు నాతి వెంకటరామయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, అరూరి శంభయ్య, బాతరాజు ఇస్తారి, ఊడుగు సత్తయ్య తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 29** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, ఆదివారం నాడు నకిరేకల్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు బాణాల రాంరెడ్డి పదవి విరమణ కార్య క్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.....విద్య బోధన చేస్తు విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు అని వారు అన్నారు. పాఠశాల అభివృదికి, విద్యార్థుల అభివృద్ధికి వారు చేసిన సేవలు అభినందనియం అన్ని వారు తెలిపారు.అనంతరం రాంరెడ్డి దంపతులను సన్మానించారు... ఈ కార్యక్రమంలో చెవ్వుగొని రజిత శ్రీనివాస్ గౌడ్ పూ జర్ల శంబయ ఎంఈఓ నాగయ్య గాజుల సుకన్య శ్రీనివాస్ చెవుగోని సైదులు గౌడ్ డాక్టర్ రఘునందన్ పాల్గొన్నారు

## ఫీజు చెల్లింపుకు చివరి అవకాశం

**నార్కట్‌పల్లి,డిసెంబర్ 29 ప్రభాతవార్త** అనుకోని కారణాలతో డిగ్రీ పూరి చేయలేక పోయిన వారికి తమ డిగ్రీ పూర్తి చేయడానికి అవకాశం కల్పిం చింది మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం.విశ్వవిద్యాలయం పరిధిలోని 2011-16, 2016-2020 సిబీసిఎస్, నాన్ సిబీసిఎస్ డిగ్రీ విద్యార్థులు తమ ఫీజులు చెల్లించడానికి చివరి అవకాశం కల్పిస్తూ పరీక్షలు నిర్వహించ నున్నట్లు ఎంజియు సిఓఈ డా॥ఉపేందర్ రెడ్డి తెలిపారు.బిఏ, బికాం, బిఎస్సీ కోర్సులకు ప్రత్యేకంగా నిర్దేశించిన పరీక్ష ఫీజు తో పాటు ఒక్కో సబ్జెక్టుకు రూ.1000/- ఫీజు చెల్లించి పరీక్షలకు హాజరు కావాలని తెలిపారు.ఈ అవకాశాన్ని వివిధ కారణాలతో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని, పూర్తి వివరాలకు సంబంధిత డిగ్రీ కళాశాలలో మరియు విశ్వవిద్యాలయం వెబై ్సట్‌ను సందర్శించవచ్చని ఆయన తెలిపారు.




# జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ప్రజలు,యువత డిశంబర్ 31 వేడుకలు శాంతి యుత వాతావరణంలో**
**ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలి**
**31వ తేది రాత్రి 10 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్**
**డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది**
**జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 29** జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ డిసెంబర్ 31 న నిర్వహించుకునే వేడుకలు జిల్లా ప్రజలు యువత శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం జరుపుకోవాలని ఒక ప్రకటనలో జిల్లా యస్.పి తెలిపారు. డిసెంబర్ 31 వేడుకలు నిర్వహించుకునే ప్రజలు ప్రమాదాలకు దూరంగా ఉంటూ పోలీసు వారి సూచనలు పాటించాలి, వేడుకలు నిర్వహించుకునే వారు ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ప్రమాదాలకు దూరంగా ఉంటూ నిర్వహించు కోవాలని అన్నారు. .. మద్యం దుకాణాలు, వైన్ షాప్స్ రాత్రి 12.00 గంటల వరకు బార్స్, రెస్టారెంట్స్ రాత్రి 1.00 గంట వరకు ప్రభ్నుత్వ అనుమతించిన సమయపాలన పాటించాలి. .. 31వ తేది రాత్రి 10 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తాము.మద్యం సేవించి వాహనాలు నడిపితే అలాంటి వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి కోర్టు లో హాజరు పరుస్తాము, అదేవిదంగా వాహనము సీజ్ చేయడం లైసెన్స్ రద్దు చేయడం మరియు బైయిండోవర్ లాంటి చట్ట పరమైన చర్యలు తీసుకోబడును. గంజాయి, డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాలు సేవించే వారి పై ఎప్పటికప్పుడు డ్రగ్స్ టెస్టింగ్ కిట్ల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండ వాహనం నడిపితే కూడా చట్ట పరమైన చర్యలు తప్పవు. మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది తో అక్రమ సిట్టింగులు, ఆరుబయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేదింపులకు గురి చేస్తూ,ఇబ్బందులను పెట్టే వారిపై షి టీం బృందాలు ఎప్పుడికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ఆర్కెస్ట్రా, డి.జే లు, మైకులు ఉపయోగించడం, బాణసంచా నిషేధం. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు ముఖ్యంగా యువత పై కేసు నమోదు ఐతే భవిషత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు,ఇతర దేశాలకు వెళ్ళుటకు వీసాలు లాంటివి ఇవ్వబడవు, కావున యువత గమనించ గలరు. మద్యానికి దూరంగా ఉండాలి తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి. వేడుకల్లో అపశృతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రో లింగ్, పికేట్స్, మఫ్టీ టీమ్స్, ముఖ్యమైన కూడలిలలో దిది కెమరాలు ఏర్పాటు లాంటి ముందస్తు చర్యలు తీసుకుంటున్నాము. పై సూచనలు పాటిస్తూ జిల్లా ప్రజలు మరియు యువత యొక్క అమూల్యమైన జీవితం ప్రమాదాల బారిన పడకుండా చూడడం పోలీస్ వారి బాధ్యత. ప్రజలు పోలీసు వారి సూచనలు పాటిస్తూ ।విది। దీనివిగి నీళినినితిదిదినిదీనివిగి నీళినిని గా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# డిసెంబర్ 31 ఉద్దేశించి, అర్ధరాత్రి పకడ్బందీగా ఆపరేషన్ చబుత్ర

**కె శివరాం రెడ్డి.. ,డీఎస్పీ ..**
**అర్ధరాత్రి ఆవారా గా తిరుగుతున్న 154 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ..**
**88 బైకులు,6 కార్లు, 15 ఆటోలు, 78 సెల్ఫోన్లు స్వాధీనం ..**
**54 డ్రంకెన్ డ్రైవ్ కేస్ లు నమోదు**





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 29** శనివారం అర్ధరాత్రి నల్గొండ పట్టణం లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశానుసారం, నల్గొండ డీఎస్పీ కె శివరాం రెడ్డి పర్యవేక్షణలో వన్ టౌన్, టూ టౌన్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు సిఐలు 15 మంది ఎస్సైలు, 98 మంది కానిస్టేబుల్ మొత్తం 13 చెకింగ్ బృందాలుగా 10 పెట్రోలింగ్ పార్టీలుగా నల్గొండ పట్టణాన్ని అష్టదిగ్బంధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోడ్లపై అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 154 మందిని అదుపులోకి తీసుకొని డిఎస్పీ కౌన్సిలింగ్ చేయడం జరిగింది. అలాగే వారి వద్ద నుండి 88 బైకులు, 6 కార్లు, 15 ఆటో లు, 78 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.అలాగే తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన 54 మంది పై డీడీ కేస్ లు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే డిసెంబర్ 31 కార్యక్రమం ఉద్దేశించి, అర్ధరాత్రి అరుగుల (చబుత్ర) మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాళ్లకు ఇబ్బందులకు గురిచేసిన, తాగి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్న, గొడవలు సృష్టిస్తున్న మరియు అనుమానస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించేది లేదని డిసెంబర్ 31 వ తారీఖు వరకు రెగ్యులర్గా ఈ డ్రైవ్ నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. అలాగే ..ఈ డిసెంబర్ 31 వ తారీకు యాక్సిడెంట్ మరియు ఇన్సిడెంట్ ఫ్రీ గా నల్గొండ పట్టణాన్ని చేయాలని ఆకాంక్షించారు.అలాగే ఇప్పుడు జరుగుతున్న నేరాలకు ముఖ్యంగా మైనర్లు మరియు 30 సంవత్సరాల లోపు ఉన్నవాళ్లే అధికంగా ఉంటున్నారని, వీళ్లకు కౌన్సిలింగ్ చేసి మార్పు తీసుకొచ్చినట్లైతే చాలా నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలియజేశారు.నల్లగొండ పట్టణాన్ని నేర రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని దీనికి పట్టణవాసులు సహకరించాలని కోరడం జరిగింది.రాత్రి పట్టుబడిన వారందరినీ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని టిటిఐ సెంటర్ నందు వారి తల్లిదండ్రుల సమక్షంలో, అర్ధరాత్రి సమయంలో ఎలాంటి కారణం లేకుండా ఆవారాగా తిరగడం, తాగి వాహనం నడపడం వల్ల జరిగే నష్టాల గురించి మరొకసారి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.కార్యక్రమంలో సిఐలు రాజశేఖర్ రెడ్డి, రాజు మరియు ఎస్ఐ లు నాగరాజు, సైదులు, సురేష్, సందీప్, శంకర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ కలెక్టరేట్ ముందు కొనసాగుతున్న నిరవధిక సమ్మె

**సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్**
**20వ రోజు బతుకమ్మ ఆటలతో నిరసన**





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 29** సమగ్ర శిక్ష ఉద్యోగు లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ముందు కొన సాగుతున్న నిరవధిక సమ్మె 20వ రోజుకు చేరింది. ఈరోజు బతుకమ్మ ఆటలతో వారి యొక్క నిరసన తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ గత 20 రోజులుగా క్రమశిక్షణతో శాంతియుతంగా మా యొక్క నిరసనలను వివిధ రూపాలలో తెలుపు తున్నప్పటికీ మరియు విద్యా వ్యవస్థలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో, మండల విద్యా వనరుల కేంద్రాలలో, భవిత కేంద్రాలలో, కాంప్లెక్స్ స్థాయిలో, జిల్లాస్థాయిలో అనేక రకాల పనులు, బోధన ఆగిపోయినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా యొక్క న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వెంటనే తమను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వీరి యొక్క సమ్మెకు మద్దతుగా లీనినీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేపాక వెంకన్న మాదిగ ,లంకపల్లి నగేష్ మాదిగ,గట్టు మల్లన్న, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి భిక్షపతి, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అబ్దుల్లా, జిల్లా అధ్యక్షులు ఎండీ యూసిఫుద్దీన్, ప్రధాన కార్యదర్శి కోట సింహాద్రి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జి.సత్యనారాయణ, జిల్లా బాధ్యులు మాధవరెడ్డి, దస్తగిరి, సుధీర్ కుమార్, ఎండి జాన్ హాజరై మద్దతు తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పల త, సాయిల్ , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్, జానయ్యా, చంద్రమోళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి

**కట్టంగూర్ యస్.ఐ. యం.రవీందర్**



**కట్టంగూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త** డిసెంబర్ 31, నూతన సంవత్సరం వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కట్టంగూరు సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రవీందర్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కట్టంగూర్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసుల సూచనలను పాటించ వల్సిందిగా విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకలు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నదని, నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైకులు, కార్లను ఇవ్వవద్దని, అలా ఇస్తే వారు ఆ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగి జరిగే అవకాశం ఉందన్నారు. కావున ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేయాల్సిందిగా ఎస్సై రవీందర్ సూచించారు. 31వ తేది రాత్రి 10 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే అలాంటి వారిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని, అదేవిధంగా వాహనము సీజ్ చేయడం లైసెన్స్ రద్దు చేయడం, బైయిండోవర్ లాంటి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవీందర్ చెప్పారు. ముఖ్యంగా యువత పై కేసు నమోదు ఐతే భవిషత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర దేశాలకు వెళ్ళుటకు వీసాలు లాంటివి ఇవ్వబడవని, కావున దీనిని యువత గమనించాలన్నారు. మండలంలోని ప్రజలు, యువత పోలీసుల సూచనలు, సలహాలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎస్ఐ రవీందర్ విజ్ఞప్తి చేశారు.

# సేవా రంగంలో ఆర్యవైశ్యులు ముందుంటారు

*వలిగొండ డిసెంబర్ 29 (ప్రభాతవార్త) :*

సేవా రంగంలో ఆర్యవైశ్యులు ముందుంటారని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించిన వలిగొండ మండల, పట్టణ, యువజన ఆర్యవైశ్య సంఘాల నూతన కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో ఆర్యవైశ్యులు పేదలకు ఆర్థికంగా, సామాజికంగా సేవచేయటంలో ముందుంటారని, ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయంగా ముందుకు రావాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. భారత స్వతంత్ర పోరాటంలో ముందు నడిపించి స్వతంత్రాన్ని సాధించిన మహాత్మా గాంధీ వైశ్యులే అని గుర్తు చేశారు. మండల ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా ఉంటానని అన్నారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో ముందుండాలని రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణ అన్నారు. ఆదివారం మండల, పట్టణ, యువజన సంఘాల ప్రమాణ స్వీకారమహోత్స్వ వంలో పాల్గొని మండల కమిటీ అధ్యక్షులుగా బెలిద నాగేశ్వర్ ను, పట్టణ కమిటీ అధ్యక్షులుగా దోగిపర్తి సంతోష్ ను, యువజన కమిటీ అధ్యక్షునిగా రేగూరి అమరేందర్ తో పాటు వివిధ కమిటీల సభ్యులను పదవీ ప్రమాణ స్వీకారం చేయించి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సేవా రంగంలో, వ్యాపార రంగంలోనే కాకుండా ఉద్యోగ పరంగా రాజకీయ పరంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు చీకటిమల్ల వీణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బెజుగం సంతోష్ కుమార్, గౌరిశెట్టి అశోక్, బచ్చు శ్రీనివాస్, అబ్బిశెట్టి సంతోష్ కుమార్, గజ్జల అమరేందర్, గౌరిశెట్టి రంజిత్ కుమార్, గజ్జల శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, భాతరాజు.బాల నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే పై బీఆర్ఎస్ అసత్య ఆరోపణలు మానుకోవాలి:

*బీబీనగర్ డిసెంబర్ 29 (ప్రభాతవార్త) :*

బీబీనగర్ మండల పరిధిలోని రాఘవాపురం గ్రామ పరిధిలోని ఆర్మీ మహిళ డిగ్రీ కళాశాల తరలింపు పట్ల భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ లు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భువనగిరి నియోజకవర్గ పరిధిలోని తుక్కాపురం గ్రామంలో ఇరవై ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించినప్పటికి కనీసం ఆర్మీ కళాశాల కోసం పక్కా భవనాన్ని నిర్మించకపోవడం దారుణం అన్నారు.ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో త్వరలో నియోజకవర్గంలో స్పోర్ట్స్ కళాశాలతో పాటు ఆర్మీ కళాశాల ను ఏర్పాటు చేయబోతున్నట్లు వారు తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ది కి సహకరిస్తూ అసత్య ఆరోపణలను మానుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ భవనం ఏర్పాటు పై చూపిన శ్రద్ధ విద్యార్థులకు సంబంధించిన భవనంపై చూపకపోవడం బాధాకరమని అన్నారు. మండలంలోని అన్నం పట్ల గ్రామంలో మౌలిక వసతులు పూర్తిచేసుకుని త్వరలోనే కళాశాల కొనసాగించినట్లు తెలిపారు. కేవలం రాజకీయ దురుద్దేశంతో ఆరోపణ చేస్తున్నారని ఇది సరికాదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని తాత్కాలికంగా ఔషపూర్ లో విద్యార్థుల కోసం కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సందిగారి బస్వయ్య,గోలి నరేందర్ రెడ్డి, బందారు ఆగమయ్య గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్,సామల ప్రవీణ్ రెడ్డి,పల్లా భాస్కర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ కార్యదర్శి సోమ శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్, పంజాల సదానంద గౌడ్,ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు దేశం విజయ్ గౌడ్,జశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# బాల్య మిత్రుల సహకారం తో ఆర్థిక సహాయం.

*గుండాల డిసెంబర్ 29 (ప్రభాతవార్త) :*

సుద్దాల గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కళాకారుడు గద్దమీది నర్సయ్య గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల



మరణించారు. తీవ్ర శోకసముద్రంలో మునిగిన కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని కల్పించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. బాల్య మిత్రులు కామ్రేడ్ గద్దమీది నర్సయ్య గౌడ్ అనారోగ్యంతో కొంత కాలంగా బాధపడుతూ ఇటీవల కాలంలో మరణించడంతో కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. గద్దమీది నర్సయ్య గౌడ్ చిన్న కూతురు రోజా స్నేహితులు స్పందించి కుటుంబాన్ని పరామర్శించి వారి నివాసంలో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయంఅందజేశారు . ఈ కార్యక్రమంలో గద్దమీది నర్సయ్య గౌడ్ చిన్న కుమార్తె రోజా, బాల్యమిత్రులు యమగాని బాలకృష్ణ,బత్తిని బాలకృష్ణ, తోటకూరి రమేష్,యమగాని నరేష్, మిర్యాల మధు, యమగాని సురేష్,గూడ యాకు, కళ్లెం ప్రవీణ్, గద్దమీది రాజు,గద్ద మీది బాలకృష్ణ, గద్దమీది పరశురాములు తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు

## భద్రమ్మ మృతికి సంతాపం తెలిపిన ద్రైద రవీందర్

*రామన్నపేట, డిసెంబర్ 29 (ప్రభాతవార్త)*

మండలం లోని దుబ్బాక గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మేకల భద్రమ్మ అనారోగ్య కారణాలతో మృతి చెందగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ద్రైద రవీందర్ ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం భద్రమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు ఉన్నారు



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు ఇవ్వాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ్మ**

*బీబీనగర్ డిసెంబర్ 29, (ప్రభాత వార్త):*

మండల కేంద్రంతోపాటు బీబీనగర్, కొండమడుగు, చిన్న రావులపల్లి గ్రామాలలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు ఇవ్వాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసిన అనంతరం గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ్మ డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఉమర్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయడం వల్ల నిజమైన పేదలకు న్యాయం జరగదనే అనుమానం ప్రజల్లో ఉన్నదని, దాన్ని నివృత్తి చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించాలని అన్నారు. భరోసా కింద ప్రభుత్వం చెప్పిన విధంగా రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు డబ్బులను వారి వారి ఖాతాలో జమ చేయాలన్నారు. బీబీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో సొంత ఇల్లు నిర్మాణం చేసుకొని ఇంటి ఆస్తి పన్ను చెల్లించినప్పటికీ అట్టి వివరాలను ఏళ్ల తరబడిగా ఆన్లైన్లో నమోదు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇప్పటికీ ఆఫ్ లైన్ లోనే కొనసాగించడం చూస్తుంటే అనేక అనుమానాలకు తావిచ్చే విధంగా పంచాయతీరాజ్ అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. వెంటనే వాటి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. నమోదు చేయకపోతే తొందర్లోనే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. వరంగల్ టు హైదరాబాద్ హైవే పై ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా పెండింగ్ లో ఉన్న రెండు లక్షల రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు ఓవల్ దాస్ సతీష్, బాలబోయిన జంగయ్య, బందారు శ్రావణ్, మంద కిరణ్, మేకల బాబు, మాదారం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



# రాగ్యానాయక్ జీవితం భావితరాలకు అదర్శం,ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, డిసెంబర్ 29 ప్రభాతవార్త*





దివంగత నేత దేవరకొండ మాజీ ఎమ్మెల్యే దీరావత్ రాగ్యానాయక్ జీవితం భావితరాలకు అదర్శమని మిర్యాలగూడఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. అదివారం రాగ్యానాయక్ 23వ వర్థంతి సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం(రాజీవ్‌భవన్)లో జరిగిన కార్యక్రమంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ భారతిరాగ్యానాయక్, డిసిసి డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, రాగ్యానాయక్ తనయుడు,పార్టీ సీనియర్ నాయకులు దీరావత్ స్కైలాబ్‌నాయక్‌తో కలిసి పాదయాత్రగా బస్టాండ్ చౌరస్తాలో ఉన్న అయన విగ్రహానికిపూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మారుమూల గిరిజనతండాలో జన్మించిన రాగ్యానాయక్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ప్రజల పక్షాన ప్రజా మనిషిగాఅనునిత్యం ప్రజల మధ్య, ఉంటూ ప్రజల హక్కులతో పాటు సంక్షేమం కొరకు మిర్యాలగూడ సమితి అధ్యక్షులుగా ఎన్నో సేవలందించారన్నారు.భౌతికంగా అయన మన మధ్య లేకున్నా అయన చూపిన దారిలోనే నడిచి అయన అశయ సాధనకు కృషి చేయాలన్నారు. నైతికవిలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ నమ్మిన సిద్దాంతాల కొరకు అవిశ్రాంతం పోరాడిన మహానేత అన్నారు. వర్థంతి సంద ర్భంగా బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి యువ తకు సూ ఫ్ఫూర్తిని చ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులుపగిడి రామలి ంగయ ్యయాదవ్, ఇనాయత్‌ఖాన్, మహబూ బ్‌అలీ,పట్టణ అధ్యక్షులు నూకల వేణుగో పాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రె డ్డి,మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, మాజీ ఎంపిపి నందినిరవితేజ, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్,25వ వార్డు ఇంచార్జిగోదాల జానకీరామ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి, చిలుకూరి బాలు, మండల నాయకులు చిలుకల మురళీయాదవ్, చక్రీనాయక్, జంగిలిలింగయ్యయాదవ్, బంటు సైదులు తదితరులు పాల్గొన్నారు.బంజారా ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో..దేవరకొండ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ దీరావత్ రాగ్యానాయక్ 23వ వర్థంతి అదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించి అనంతరం అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్,మక్లనాయక్, బీమ్లానాయక్, బాబుసింగ్, నానిక్య, లాలు, చందునాయక్, రవి, భాషా, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాగ్యా నాయక్ సేవలు చిరస్మరణీయం

*త్రిపురారం. ప్రభాతవార్త:*

దేవరకొండ మాజీ శాసనసభ్యులు దివంగత ధీరావత్ రాగ్యనాయక్ 23వ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బ్లాక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ము డి మాళ్ల బుచ్చిరెడ్డి లు మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడుగా ప్రజాసేవ లక్ష్యంగా గిరిజన నేతగా, పేదల పక్షాన పోరాడే నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగి మిర్యాలగూడ సమితి అధ్యక్షులుగా, దేవరకొండ శాసనసభ్యులుగా బడుగు బలహీనవర్గాల హక్కుల సాధన, సంక్షేమం కొరకు ఎంతో శ్రమించిన రాగ్యా నాయక్ సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన స్ఫూర్తితో నే టి యువత పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ బుసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు అంబటి రాము, గట్టు యాదగిరి, నాయకులు మార్తి భరత్ రెడ్డి, అనుముల వెంకట్ రెడ్డి, ఆలంపల్లి జానయ్య, సోమయ్య, అమరేందర్ రెడ్డి, మైలారశెట్టి సైదయ్య, పద్మ, నారాయణరెడ్డి, రవి నాయక్ సైదులు గౌడ్, సలి కంటి బాలకృష్ణ, భాస్కర్, మోతిలాల్ తదితరులున్నారు.



## పెద్దగట్టు జాతరకు 100 కోట్లు కేటాయించాలి

*మాడుగులపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

మాడుగులపల్లి మండల కేంద్రంలో ఆదివారం యాదవ సంఘం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం గొర్రెల పెంపకందారుల సంఘాల నల్గొండ జిల్లా కార్యదర్శి ఊరుబండి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెద్ద ఎత్తున జాతర జరుగుతుంది ఈ జాతరకు భారతదేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతారు జాతర దగ్గర పడుతుంది కాబట్టి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్థానిక మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ తీసుకొని పెద్దగట్టు జాతరకు 100 కోట్లు కేటాయించాలని తక్షణమే పాలకవర్గాన్ని నియమించాలని ఫిబ్రవరి 16 నుంచి 20 వరకుజాతర జరుగుతుంది కాబట్టి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యం మరుగుదొడ్లు పార్కింగ్ రవాణా వ్యవస్థని పటిష్టపరిచేటందుకు సీసీ కెమెరాలు సిసి రోడ్లు మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన పనులు జరిపించాలని స్థానిక అధికారులు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి పెద్ద గట్టును అభివృద్ధి పరచాలని గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల నల్లగొండ జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం గ్రామ అధ్యక్షుడు ఊరిబిండి సైదులు యాదవ్,తగుళ్ల వెంకన్న, మండల నాయకులు ఆవుల రవి యాదవ్, బొర్రాజు నాగరాజు యాదవ్,కొమ్ము నాగయ్య ఉరిబిండి నాగరాజు తగుల శివ యాదవ్ అశోక్ కునుకుంట్ల వెంకన్న లింగయ్య కొండయ్య వెంకన్న శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## టోకెన్ సమ్మెకు సిద్ధమైన పంచాయతీ కార్మికులు

*:మాడుగులపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

మాడుగులపల్లి మండల కేంద్రంలోని, ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు, వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిన్న, ఈరోజు టోకెన్ సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సమ్మెకు సంఘీభావంగా సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ గత పాలకులు వారికి సరైన న్యాయం చేయలేదు. ఇప్పుడున్న పాలకులు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం వారికి వేతనం 26000 ఇవ్వాలి అలాగే వారి ఎకౌంట్లోనే నేరుగా పడేలా చూడాలి. గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు ఉద్యమాలు చేసినటువంటి పరిస్థితి ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం ఎన్నికల హామీలు వారి సమస్యలు పరిష్కరిస్తా అని చెప్పి హామీ ఇచ్చింది ఆ హామీ నెరవేర్చాలి లేని యెడల నిరవధిక సమ్మెకు పోయే అవకాశం కూడా ఉన్నది అనే హె చ్చరించారు కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు నరసయ్య,రవి,పాపయ్య, లక్ష్మి, జానయ్య,చిట్యాల దాసు తదితరులున్నారు.



## పిసిసి ని మర్యదపూర్వకంగా కలసిన( టీపిసిసి) జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్య

*:మాడుగులపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపిసిసి ) ని మర్యాద పూర్వకంగా కలసిన టీపిసిసి జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్య, ఈ సందర్భంగా మండలం లోని,పలు సమస్యలను వివరించి, సమస్యల పరిష్కారం కై కృషి చేయాలనీ కోరినట్లు, కాం గ్రెస్ పార్టీ రైతు పక్షపాతీ అని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల కాంగ్రెస్ నాయకులను, అభిమానులను కోరారు.



## మిర్యాలగూడ వార్త

## పరామర్శ

*మద్దిరాల /డిసెంబర్ 29: ప్రభాత్తవార్త :*



మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన పయ్యవుల కొమ ్ఘరయ్య అనారోగ్యంతో మృతి చెంద్ఘగా ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర రైతు సంక్షేమ కమి ్ఘషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ వారి పార్థివ దేహానికి పూ ్ఘలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను కలిసిన జి పి కార్మికులు

*మోటకొండూర్ ప్రభాతవార్త డిసెంబర్ 29*

గ్రామ పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన సమస్యలు త్వరగా పరిష్కారించాలని కోరుతూ ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐల య్య ను కారోబార్లు సిబ్బంది కలిసి వినతి పత్రం అందజేశారు. 51 జీవో రద్దు ,కారోబార్ బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా నియమించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే సమస్య లను పరిష్కరించేందుకు జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో తప్పకుండా సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలం కరోబార్లు, సిబ్బంది గంధ మల్ల బిక్షపతి , గువ్వ రోశయ్య, కందుల బిక్షపతి , శాతం పాండు ,మామిడి కవిత , పంగ రాములు , శ్రీమంతుల వెంకటేశ్వర్లు , సిరిపంగ భాష తదితరులు పాల్గొన్నారు

## ఉచిత శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ, డిసెంబర్ 29 ప్రభాతవార్త*



ఉచిత కుట్టు మిషన్ శిక్షణలను ముస్లీం మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ముస్లీం వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి,నేతాజీ కూరగాయల మార్కెట్ అధ్యక్షులు అహ్మద్‌చావుస్ అన్నారు. అదివారం శిక్షణ పూర్తి చేసిన మహిళలకు అయన సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడారు. మహిళలను అర్థికంగా బలోపేతానికి రెండేళ్లుగా సంస్థ అధ్వర్యంలోఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రియాజ్, మహమూద్, మస్తాన్వలిఉల్లా,సుంకు శ్రీనివాస్, బాసిద్, గోరే, చౌదరి, కౌన్సిలర్ జానీ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

### :టీ పి సి సి అధికార ప్రతినిధి కొండేటి మల్లయ్య.



మాడుగులపల్లి, డిసెంబర్ 29 ప్రభాత వార్త ఐ ఎన్ సి ( ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ )భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ, 139 ఆవి ర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని, మాడుగుల పల్లి మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ అభిమాను లకు శుభాకాంక్షలు తెలిపిన , టీ పి సి సి అధికార ప్రతినిధి కొండేటి మల్ల య్య.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం తెచ్చినది కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చినది,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ కు చెందిన పి వి నరసింహ రావును,దేశ ప్రధాని ని చేసింది కాంగ్రెస్ పార్టీయె నని, దాదాపు దేశాన్ని యాభై, అరవై సంవత్సరాలు పాలించింది కూడా కాంగ్రెస్ పార్టీ అని, భవిష్యత్తు లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి కాంగ్రెస్ పార్టీ అభిమాని, నాయకులు కృషి చేయాలనీ మాట్లాడారు. ..

# యోగ ప్రతి ఒక్కరికి అవసరం

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట

ఈ నెల 22 న కరీంనగర్ లో జరిగిన యోగ పోటీలలో విజేతలుగా నిలిచిన యోగసాధకులకు ఆదివారం సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ ఎస్సై కుశలవ అతిథులుగా సంత్ నిరంకార్ సంస్థ అధ్యక్షురాలు కదారి సరళ, డాక్టర్ నిర్మల్ కుమార్ పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ కుశలవ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో యోగా ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు.మానసిక ఒత్తిడితో ఎంతోమంది బాధపడుతున్నారని వారు యోగా చేయడం వలన ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, సహనం,ఓపిక ఏర్పడుతుందని తెలిపారు. యోగా చేయడం ద్వారా శరీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఎంతో ఉపయోగపడుతుందని ఉద్యోగస్తులు ,వ్యాపారస్తులు విద్యార్థులు ఎవరికైనా యోగ ఎంతో అవసరం అని అన్నారు. ఆరోగ్యం కొరకు యోగా చేసుకుంటూ యోగా పోటీలలో ,రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలలో పాల్గొంటూ మన సూర్యాపేటకు పేరు ప్రఖ్యాతలు చేస్తున్న సాధకులను అభినందించారు. అందులో ముఖ్యంగా



మహిళలు వారి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వివిధ స్థాయిలలో మేమున్నామంటూ పోటీలలో పాల్గొనీ పథకాలు గెలవడం హర్షనియన్నారు.ఇక ముందు కూడా ఇలాంటివి ఎన్నో పథకాలు సాధించి మన సూర్యాపేటకు పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరడం జరిగినది. ప్రస్తుత తరుణంలో కంప్యూటర్ టెక్నాలజీ పెరగడంతో సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడుతున్నారని వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాధకులు భాస్కర చారి, సుదర్శన్ రెడ్డి, సుధాకర్, మమత, వి లింగయ్య, మల్లారెడ్డి, గోరంట్ల శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్,సుజాత, కిరణ్మయి, సామ్రాజ్యం, స్వరూప, కల్పన, ధనలక్ష్మి, జయలక్ష్మి, మంజుల, అనిత, శ్రీదేవి, నాగలక్ష్మి, ఓ లింగయ్య, కృష్ణారెడ్డి, డాక్టర్ సతీష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## నేడు మార్కెట్కు కు సెలవు

తిరుమలగిరి డిసెంబర్ 29 ప్రభాతవార్త

రైతు సోదరులకు వ్యాపారస్తులకు గుమస్తాలకు మరియు కార్మికులకు తెలియజేయు విషయం తేది30 అనగా సోమవారం అమావాస్య సందర్భంగా మార్కెట్ యార్డుకు మరియు కార్యాలయానికి సెలవు ఇట్టి సెలవు రోజులో మార్కెట్ గేటు తీయబడదు. కావున ఇట్టి విషయాన్ని రైతు సోదరులు గమనించి మార్కెట్ కు ఎలాంటి నరుకులను తీసుకురాకూడదు. తిరిగి తేదీ:31 అనగా మంగళవారం రోజున ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే మార్కెట్ యార్డ్ లోనికి సరుకులను అనుమతించి క్రయ విక్రయాలు జరుపబడును. కావున కమిషన్ దారుడు ఇట్టి విషయాన్ని గమనించగలరని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

తుంగతుర్తి.డిసెంబర్ 29. ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సామాజిరెడ్డి అన్నారు ఆదివారం మండల కేంద్రంలో మలిదశ ఉద్యమకారుల మండల అధ్యక్షుడు ఎనగందుల మల్లేష్ నేత ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ చతిస్ గడు. జార్ఖండ్ రాష్ట్రాల మాదిరిగా తెలంగాణ ఉద్యమకారులను స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించి పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని. ఉద్యమ కారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మలి దశ ఉద్యమకారులు.స్వర్గం మల్లయ్య. కొత్తగట్టు యాకయ్య. సంకేపల్లి




రఘునందన్ రెడ్డి. సాయి గౌడ్.శంకర్. నాగమల్లు.వె ంకటేష్.రా మ్మూర్తి.భాగ్యమ్మ.భూపాల్ రెడ్డి.సంజీవ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరుతూ ఆది వారం గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రీన్ వాక్ ను సూర్యాపేట జిల్లా కేంద్రం లో । నెహ్రూ నగర్ లో నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రతి ఇంటికి స్టిక్కర్లు, కరపత్రాల పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రీన్ క్లబ్ ప్రశ్న అధ్యక్షులు ముప్పారపు నరేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి నుండి బయలుదేరేటప్పుడు చేతి సంచితితో బయలుదేరి సామాగ్రి కొనుగోలు చేయాలని, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని, ప్రతి ఒక్కరూ తమ ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడంతోపాటు, వాతావరణ కాలుష్యానికి మొక్కలు నాటాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ కార్యవర్గం తోట కిరణ్ కుమార్ బొలిశెట్టి మధు,మారం పవిత్ర వందనపు శ్రీదేవి, దేవరశెట్టి నాగరాజు, అనంతల సువర్ణ యామా రజిని, దారం శ్రీనివాస్ గెల్లి అంజన్ ప్రసాద్ ,కక్కిరేణి రవిచంద్ర, మంచాల శ్యామ్ తల్లాడ రామచంద్రయ్య కొక్కుల సంపత్,రావిరాల సురేందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హోం మంత్రి అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలనే ఆర్ఎస్ఎస్ బిజెపి కుట్రలో భాగంగానే కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ పక్కన గల శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆర్ఎస్ఎస్ భావజాలంతో రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి మనువాదాన్ని ప్రవేశపెట్టాలని చూస్తుందన్నారు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న హోంమంత్రి పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా వ్యాఖ్యానించడం దుర్మార్గమన్నారు బిజెపి పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో చేస్తున్న జమిలి ఎన్నికల మూలంగా రాష్ట్రాల హక్కులను హరించివేస్తుందని అన్నారు. కులమత విశ్వాసాల పేరుతో ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తూ పాలను కొనసాగిస్తుందన్నారు. మతోన్మాదానికి మూడ విశ్వాసాలకు మనువాద సిద్ధాంతానికి వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడినందునే కావాలని బిజెపి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుందని అన్నారు అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంకా అందరికీ అందించలేదని అన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు సర్వే చేస్తున్న వారికి యాప్ లో అప్లోడ్ చేసే సందర్భంగా వస్తున్న సమస్యలను పరిష్కారం చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించడం కోసం పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ పార్టీని పెంచడం కోసం ప్రతి ఒక్క పార్టీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,ములకలపల్లి రాములు,నాగారపు పాండు, కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, జే.నరసింహారావు,వీరబోయిన రవి,పులుసు సత్యం,కందాల శంకర్ రెడ్డి,బూర శ్రీనివాస్, పల్లె వెంకటరెడ్డి,షేక్ యాకూబ్ బ్రహ్మం,పాండు నాయక్, వట్టేపు సైదులు,అనంత ప్రకాష్,మిట్టగడుపుల ముత్యాలు,బెల్లంకొండ వెంకటేశ్వర్లు బెల్లంకొండ సత్యనారాయణ,ధనియాకుల శ్రీకాంత్,కొప్పుల రజిత, జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూరి స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మద్దిరాల/ డిసెంబర్ 29: ప్రభాతవార్త

:మండల పరిధిలోని గోరంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987. 88 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు తమకు విద్యను బోధించిన గురువులను ఆదివారం పూలబాటలో నడిపించి గురువులకు ఘనంగా శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ 45 సంవత్సరం క్రితం చదివిన పాఠశాలలో గురువులతో కలిసి విద్యార్థులమంతా కలవడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులు ఆటపాటలతో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## మంత్రి ఉత్తమ్ పిఎ నంటు ఐసిడిఎస్ సూపర్ వైజర్లకు ఫోన్ కాల్

నేరేడుచర్ల డిసెంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిఏ ని అంటూ ఇరువురు ఐసిడిఎస్ సూపర్ వైజర్లు కు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ కాల్ చేసి అమర్యాదగా మాట్లాడినట్లు నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ ఆదివారం తెలిపారు, ఎస్ ఐ వివరాల ప్రకారం ఐ సి డి ఎస్ సూపర్ వైజార్ లుగా పనిచేస్తున్న బి రమాదేవి. యశోదలకు గత అక్టోబర్ 29న 7729036492 నెంబర్ నుండి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పీ ఎ ను మాట్లాడుతున్నానని మీ మండలంలో ఎన్ని అంగన్వాడీ టీచర్లు, ఆయాల పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని అడిగి వాటి వివరాలను వాట్సప్ మెసేజ్ చేయాలని తెలిపినట్లు. ఆ ఫోన్ కాల్ గురించి సూపర్ వైజార్లు విచారించగా ఫేక్ కాలనీ గమనించి తమతో మంత్రి పిఏని అని ఫేక్ కాల్ చేసి అమర్యాదగా మాట్లాడిన వ్యక్తిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని నేడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు

## కుమ్మర్లను ఆలయ పూజారులుగా గుర్తించాలి

*తుర్కపల్లి, డిసెంబర్ 29 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రాంతాల్లో గ్రామాల్లో తరతరాలుగా గ్రామ దేవతల ఆలయాల్లో పూజలు చేస్తూ కులవృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న కుమ్మరులను ఆలయ పూజారులుగా గుర్తించాలని, ధూప దీప నైవేద్యాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని, కుమ్మర్ల సంఘం మండల అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కుమ్మర్ల సంఘం నాయకులతో కలిసి హైదరాబాదులోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంలో తీన్మార్ మల్లన్న కలిసి తమ బాధను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ కుమ్మరులు అని రంగాల్లో అభివృద్ధి చెందాలని, గ్రామ దేవతల ఆలయాల్లో కుమ్మరులకు పూజారులుగా గుర్తింపు వచ్చే విధంగా తన సహాయ సహకారాలను అందిస్తామని, రాబోవు రోజుల్లో కుమ్మరులకు కూడా సభల్లోకి వెళ్లే విధంగా కృషి చేస్తామని అన్నారు. బీసీలు ఐక్యత జాతి చెప్పాలని తెలిపారు. ఈ సందర్భంగా కుమ్మర సంఘం నాయకులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఇంద్రపాల సత్యనారాయణ ,రేణిగుంట భాస్కర్ ,ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ దేవరుప్పల మల్లేష్, ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు ,కోశాధికారి జాగిల్లపురం సత్యనారాయణ, నాగాయపల్లి శ్రీనివాస్ ,ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్, మీడియా కోఆర్డినేటర్ జీవిలికపల్లి మహేష్, మండల యూత్ అధ్యక్షుడు తిగుళ్ల బాలకృష్ణ, జాగిల్లపురం రాములు, నాగాయపల్లి మల్లేష్, వెంకటయ్య, జాగిల్లపురం బాలకృష్ణ, అన్నారం శంకరయ్య ,బాబు, ఆలేటి రాజు, తిగుళ్ల వెంకటేష్ ,మధు, నాగాయపల్లి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు



## మాదాపూర్ గ్రామంలో బూత్ అధ్యక్షుల ఎన్నిక

*తుర్కపల్లి, డిసెంబర్ 29 (ప్రభాతవార్త)*

భారతీయ జనతా పార్టీ తుర్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మాదాపూర్ గ్రామంలో 43,44, 45 బూత్ ల అధ్యక్షులు ఎన్నికను నిర్వహించారు. 40 వ బూత్ అధ్యక్షునిగా ధరావత్ నరేష్ నాయక్, 44వ బూత్ అధ్యక్షునిగా పాముల రామచంద్రం, 45వ బూత్ అధ్యక్షునిగా లెంకల బిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు యాటపెంటయ్య మాట్లాడుతూ మాదాపురం గ్రామ ప్రజలు ఎంపీ ఎలక్షన్లలో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలను చిత్తు చేస్తూ మెజారిటీ బిజెపి పార్టీకి సాధించడం జరిగిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా గ్రామంలో బీజేపీ చెత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, మాజీ మండలాధ్యక్షుడు నారాయణ మండల ప్రధాన కార్యదర్శి ఏడుమూల ఆంజనేయులు, ఓ బి సి మోర్చా మండల అధ్యక్షుడు చిలుకూరి రమేష్ ,మేకల పాండు, మోత్కుపల్లి బిక్షపతి, రావుల శేఖర్ , సిద్దంకి మురళి, జంగిడి ప్రసాద్ ,సీత రవి ,దొంతుల సతీష్, పోతరాజు పాండు, శ్రీకాంత్, ఒగ్గు వేణు ,చిలుకూరి భరత్ ,పాముల ఉపేందర్, పాల్గొన్నారు






## రామకృష్ణ సాయి మందిరంలో మాస శివరాత్రి రుద్రాభిషేకం

*రాజాపేట, డిసెంబర్ 29 (ప్రభాతవార్త)*



మండల కేంద్రమైన రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆదివారం పరమశివుడికి రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర మార్గశిర ! త్రయోదశి మాసశివరాత్రి సందర్భంగా శ్రీ రామకృష్ణ సాయి మందిరం భజన మందిరం లో రుద్రాభిషేకములు పంచామృతాభిషే కములు, ఫలరసాభిషేక ములు విశేష అభిషేకములు ఆలయ అర్చ క స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ నిర్వహించారు. భక్త మహ శయులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామి వారి అభిషేకములో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదములు తీసుకొని భోళాశంకరుని కృపకు పాత్రులయ్యారు. పూజ నిర్వహణ ప్రసాదం దాత ఉప్పల రమేష్ స్వప్న దంపతులు అందజేశారు. దంపతులుభక్తులు అధిక సంఖ్యలో అభిషేక పూజలో పాల్గొన్నారు. సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వేద ఆశీర్వచనం చేసి ఆలయ అర్చక స్వాములు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రీ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు.

*...ఆలేరు డిసెంబర్ 29 (ప్రభాతవార్త)*



జనగామ జిల్లాలో ఫ్రై స్టెన్ హై స్కూల్ లో జరుగుతున్న 50వ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ బార్ల పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు జగిత్యాల రంగారెడ్డి జిల్లా జట్లను ఓడించి ప్రీ క్వాటర్ ఫైనల్ కు చేరుకుందని జట్టు కోచ్ పూల చంద్రకుమార్, మేనేజర్ యాట సందీప్ తెలిపారు. కబడ్డీలో ప్రీ కోటర్ ఫైనల్ చేరుకోవడం పట్ల కోచ్ మేనేజర్లను క్రీడాకారులను జిల్లా కబడి అసోసియేషన్ అధ్యక్షుడు గొంగిడి మహేందర్రెడ్డి, ఉపాధ్యక్షుడు బుర్ర మహేందర్ యాదవ్, కోశాధికారి గంధ మల్ల కుమార్, సహాయ కార్యదర్శులు సిద్ధం విజయకుమార్, జీత్తు నరేష్, అర్జున, సురేందర్ ,సీనియర్ కబడ్డీ క్రీడాకారులు ప్రతాప్ లు అభినందించారు

## గంధ మల్ల గ్రామంలో సాధనసురుల ప్రదర్శన

*తుర్కపల్లి, డిసెంబర్ 29 (ప్రభాతవార్త)*



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలోసాధనసురుల విన్యాస ప్రదర్శన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని పెద్దమ్మ గద్ద ఆవర ణలో నిర్వహించారు. ఈ కార్యక్రవ ంలోఏలేటిట్టల్ పంతులు, ఎర్రగ ంట్లవెంకటేశం,చెదుదీపు గురుదాసు , చెదుదీపు భాస్కర్, చింతం కనకయ్య, చింతం నరేష్, గంజి శ్రీనివాస్ కళాబృందం తదితరులు పాల్గొన్నారు

## బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ



*నాగారం డిసెంబర్ 29 (ప్రభాతవార్త)*

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాన్ని ఆదివారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండపైన బౌద్ధ క్షేత్రాన్ని పరిశీలించి మ్యూజియంలోని బౌద్ధ సంపదను పరిశీలించి బౌద్ధుని చరిత్ర ను ఆర్కియాలజీ ఏడిని అడిగి తెలుసుకున్నారు. ఫణిగిరి క్షేత్రం అద్భుతమైన బౌద్ధ సంపాదన కలిగి ఉండడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఆయన వెంట ఆర్కియాలజీ ఏడి నాగలక్ష్మి సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి ఎస్సై ఐలయ్య కానిస్టేబుల్స్ ఎల్లయ్య నరసింహారావు దుర్గ ప్రసాద్ బౌద్ధ క్షేత్ర సిబ్బంది యాకయ్య కార్తీక్ వీరయ్య తదితరులు ఉన్నారు.

## దేశానికే దీక్సూచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

*.నాగారం డిసెంబర్ 29 (ప్రభాతవార్త)*



దేశానికే దిక్సూచి డా.బి ఆర్ అంబేద్కర్ అని మహాజన్ సోషలిస్టు పార్టీ జాతీయ అధ్యక్షుడు మరియు ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని ఈటూర్ గ్రామం లో డా.బి ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ చదువు అనే జ్ఞానం తో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మహనీయుడు అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రాసి దేశానికి దిశ నిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి ఆయన అని అన్నారు. సమాజంలో అగ్రవర్ణాల చేతిలో అనేక అవమానాలు ఎదుర్కొని క్లిష్ట పరిస్థితుల్లో చదువును కొనసాగించాడు అని అన్నారు. మనువధ కోరల నుండి దళితులను కాపాడేందుకు భారత రాజ్యాంగంలో అనేక చట్టాలు పొందు పరిచినాడని అన్నారు. 40 సంవత్సరాలు ఏకధాటిగా కేంద్రమంత్రి పనిచేసిన ఘనత డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ కే దక్కిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం డాక్టర్ బండి సాయన్న విగ్రహ దాతలు పేరాల పూలమ్మ సోమయ్య ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమయ్య బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు కృష్ణ ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతలపాటి శ్రీరాములు ఏపూరి సోమన్న పేరాల గోపి చింత రెడ్డి రాజగోపాల్ రెడ్డి వంగూరి దామోదర్ పేరాల చిన్న యాదగిరి అశోక్ రెడ్డి శ్రీనివాస్ సోమిరెడ్డి సోమయ్య బొట్టు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

*కేసముద్రం, డిసెంబర్ 29, (ప్రభాతవార్త)*

పద్మశాలి సంఘం కేసముద్రం మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికలో మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా దాసరి శ్రీనివాస్, కాముని కుమారస్వామి, కోశాధికారిగా బొద్దుల సురేందర్లను ఎన్నుకున్నారు. కేసముద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో నిర్వహించిన ఈ ఎన్నికల ప్రక్రియలో మండలంలోని అన్ని గ్రామాల పద్మశాలీ కుటుంబాల వారు పాల్గొని కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేముల వెంకన్న, అల్వాల రామకృష్ణ, కోషాధికారి పెండెం రమేష్, కేసముద్రం పట్టణశాఖ అధ్యక్షుడు చిట్యాల వీరన్న, యూత్ అధ్యక్షుడు చలమల్ల కిరణ్ప్రకాష్, సమ్మయ్య, శ్రీరాములు, రాజేష్కుమార్, జనార్థన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి జిల్లా నూతన కాలండర్ ఆవిష్కరన

*ఆలేరు డిసెంబర్ 29 (ప్రభాతవార్త)*



ఐ ఎన్ టి యు సి యాదాద్రి భువనగిరి జిల్లా నూతన క్యాలెండర్ ను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అధిక ారంలోకిరావడంలో ఎన్ఐటియుసి పాత్ర చాలా ముఖ్యమైందని అన్నారు కార్మికుల సమస్యల పరిష్కారంలో పార్టీ ఎప్పుడూ ముందంజలో ఉంట ుందని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ సభ్యత్వం వరం లాంటిది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేరు అనిల్,పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, జిల్లా సెక్రటరీ జనరల్ చెక్కుల శ్రీనివాస్, ఎగ్గిడి యాదగిరి, ఇప్ప ప్రభాకర్, చంద్రం, లింగం, ఎండీ మాజీద్, గుర్రం నాగరాజు, కోరుటూరి సిద్దులు, సంగి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# వేదమంత్రాలతో కన్నుల పండువగా లక్ష్మి సుదర్శన యాగం

### పంచామృతాలతో అభిషేకం

### కోదండ రామాలయంలో వెల్లువిరిసిన ఆధ్యాత్మిక శోభ

*నేరేడుచర్ల డిసెంబర్ 29 ప్రభాతవార్త*



నేరేడుచర్లలోనిశ్రీకోదండరామాలయంలోధనుర్మాసం.మాసశివరాత్రిసందర్భంగా ఆదివారం వేదమంత్రాలతో కన్నుల పండువగ శ్రీ లక్ష్మీ సుదర్శన యాగం నిర్వహించివారు.వేదపండితులు మొలుగు శ్రీనివాసచార్యులు నేతృత్వంలో ఎనిమిది మంది రుత్వికులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద గోదారంగనాథ స్వాములకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన యజ్ఞ శాలల వద్ద పలువురు దంపతులు పీఠలపై కూర్చోనగా మొదట గణపతి పూజతో మొదలుపెట్టి యజ్ఞ గుండంలో హారతి కర్పూరంతో అగ్నిని వెలిగించి పూజా ద్రవ్యాలతో, శ్రీ మహాలక్ష్మి. చంద్ర. శివ. ఆంజనేయ స్వామి స్తోత్రాలు పఠించిసుదర్శన మంత్రాలతో యాగ తంతును శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. పూర్ణాహుతి అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. మొదట ఆవు పాలు ఆవు నెయ్యి ఆవు పెరుగు తేనె సుగంధ ద్రవ్యాలు తదితరాలు పంచామృతాలు బిందెలో నింపి మహిళలు భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేయగ వేద పండితులు ఆలయంలోని దేవతామూర్తులకు పంచామృతాలతో అభిషేకం చేశారు.విశేష రీతిలో హాజరైన భక్తులతో ఆలయ ఆవరణ మొత్తంఆధ్యాత్మికత వెల్లి విరిసింది. ఈ యాగంలో పులిజాల వెంకటరమణారావు, తడకమళ్ల నరసింహస్వామి, మురారిశెట్టి రమేష్, గోళ్ళ సుధాకర్, నిమ్మగడ్డ సుబ్బారావు, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, పోలిశెట్టి శ్రీనివాసరావు, వీరమల్ల సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య , మా శెట్టి మోహన్, బాలెన సైదులు ,కందిబండ శ్రీనివాసరావు, జగిని సురేష్, సైదాచారి, వంకాయల శ్రీనివాసరావు, బోనగిరి అంజయ్య, యర్రంశెట్టి జానయ్య దంపతులు కూర్చోనగా ఉప్పల కృపాకర్, రాచకొండ రామ్మోహన్ రావు, మురారి శెట్టి రమేష్, రత్నం లు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# ఇంటర్నేషనల్ త్రో బాల్ పోటీలలో శ్రీలంకపై భారత జట్టు ఘన విజయం

### ఇండియా జట్టుకు ఆడిన కొత్తూరు గ్రామ వాసి

ఇండియా జట్టుకు ఆడటం గర్వకారణంగా ఉందన్న తల్లిదండ్రులు సంబరాల్లో గ్రామస్తులు, కుటుంబసభ్యులు చిన్నప్పటి నుండే ఆటపై ఆసక్తి ఇండియా శ్రీలంక దేశాలకు తమిళనాడు వేదికగా ఆదివారం జరిగిన త్రోబాల్ ఆటలో భారత మహిళా జట్టు ఘన విజయం సాధించింది..ఇండియా తరఫున త్రో బాల్ జట్టుకు మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన అన్నపురెడ్డి లిఖిత రెడ్డి ఎంపికైంది..ఇండియా తరఫున ఆడి విజయానికి కృషి చేసింది. ఇండియా తరఫున ఆడి గెలిచినందుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. లిఖిత రెడ్డి విద్యాభ్యాసం 1 నుండి 10 వ తరగతి వరకు మండలంలోని సీతా మెమోరియల్ స్కూల్ నందు, ఇంటర్మీడియట్ హైదరాబాద్ కొండపూర్ లోని శ్రీ చైతన్య కళాశాల నందు, బీటెక్ మేడ్చల్ జిల్లాలోని సిఎంఆర్ కళాశాల నందు ప్రస్తుతం విద్యాభ్యాసం కొనసాగిస్తున్నది.. కాలేజ్ తరఫున ఎంపికై భారత జట్టు కు ఆడింది.. చిన్నప్పటి నుండి త్రో బాల్ పై ఎక్కువ ఆసక్తి చూపిందని, తల్లిదండ్రులు అన్నపురెడ్డి గోవర్ధన్ రెడ్డి, శిల్ప తెలిపారు..తన కూతురు ఇండియా తరఫున ఆడి గెలిచినందుకు చాలా గర్వ కారణంగా ఉందన్నారు..



# ఎర్ర జెండా ప్రజా సమస్యల పోరాటాల అండ

### నేడు నల్లగొండ లో సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయండి

### .సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖం



హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త : ఎర్రజెండా పేద ప్రజల పోరాటాలకు అండ అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. హుజూర్నగర్ పట్టణం లోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాల వేడుకలలో నల్లగొండ ఎన్జీ కాలేజీ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ ఉన్నచోట పోరాటం ఉంటుందనేది చరిత్రలో నిజమైందన్నారు. అయితే దోపిడీ సరిగా అర్థమయ్యేంత వరకు అది ప్రజా ఉద్యమముగా మారదు అన్నారు. దోపిడీ అనేది ప్రజలకు కార్మిక వర్గాలు తెలుసుకుంటే వారి పోరాటాన్ని ఎవరు ఆపలేరన్నారు. ఆ సమయంలో కమ్యూనిస్టుల ఆవశ్యకతను అన్ని వర్గాల ప్రజలు గుర్తిస్తారన్నారు. 30 న ఎన్జీ కాలేజీలో జరిగే సిపిఐ బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా, మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావులతో పాటు సిపిఐ ప్రముఖ నాయకులందరూ పాల్గొంటారని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లవుల రాములు, నాయకులు కంబాల శ్రీనివాస్ దేవరం మల్లీశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, జక్కుల రమేష్, గుండా రమేష్, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, కొప్పోజు సూర్యనారాయణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, మామిడి నరసయ్య, దొంతగాని సత్యనారాయణ, జక్కుల శ్రీనివాస్, నంద్యాల రామిరెడ్డి, తాటికొండ కృష్ణారెడ్డి, చింతకా యల కనకయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. డిసెంబర్ 29 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు ఆదివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలునిర్వహించారు స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్,అర్చకులుపద్మనాభచార్యులు,రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి వినియోగదారులు, డీజే నిర్వాహకులకు కౌన్సిలింగ్

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 29,*



ప్రభాతవార్త :హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి అమ్మకాలు చేసిన వ్యక్తులకు, సేవించిన కేసులలో యువకులకు అలాగే డీజే సౌండ్ సిస్టం నిర్వాహకులకు సిఐ చరమంద రాజు ఆదివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా గంజాయి ఇతర మాదకద్రవ్యాలు గానీ వినియోగించకూడదని హెచ్చరించారు. అదేవిధంగా, నూతన సంవత్సర వేడుకలలో డీజే లకు అనుమతి లేదు. ఎవరైనా డీజేలు వినియోగిస్తే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాత కేసులలో ఉన్న ముద్దాయిలు మళ్లీ అలాంటి చర్యలకు పాల్పడితే వారిపై రౌడీ షీట్ కేసులు పెడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి. ముత్తయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# గంజాయి వినియోగ ప్రమాదంపై అవగాహ

*నేరేడుచర్ల డిసెంబర్ 29 ప్రభాతవార్త*



నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఎస్ఐ రవీందర్ గంజాయి వినియోగంతో కలిగే ప్రమాదంపై యువతకు అవగాహన కల్పించారు గతంలో గంజాయి సేవించిన అనుమానితులనూ రాబోయే కొత్త సంవత్సరం దృష్టిలో పెట్టుకొని గంజాయి సేవించకుండా 15 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించారు. గంజాయి వినియోగంతో ఆర్థికంగా నష్టపోతారని, భవిష్యత్తును కోల్పోతారని సూచించారు. గంజాయిని విక్రయించిన వినియోగించిన చట్టరీత్యా చర్య తీసుకుంటామని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తును ఏర్పరచుకోవాలని పిలుపునిచ్చారు

# టైక్వాండో బెల్టులు బహుకరించిన సిఐ జి చరమందరాజు

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :*



హుజూర్నగర్ పట్టణంలో తెలంగాణ స్టేట్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచ్ ని. అంబేద్కర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహి చడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు పాల్గొని టైక్వాండో బెల్టులను ప్రధానం చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ టైక్వాండో విద్యార్థినీ విద్యార్థులు అందరూ నేర్చుకొని శారీరక ఆరోగ్యం, స్వీయ రక్షణ, క్రమశిక్షణ నేర్చుకోవాలన్నారు. సర్టిఫికెట్లకు విద్యా ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ ఉంటుందన్నారు. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టైక్వాండో ఎగ్జామినర్ అనిల్ కుమార్ మరియు సూర్యాపేట జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఇన్చార్జి సెక్రెటరీ ,కోచ్ అంబేద్కర్ పాల్గొన్నారు

# రైల్వే సేవ పురస్కారానికి ఎంపికైన స్టేషన్ ఘన్పూర్ వాసి

*..ఆలేరు డిసెంబర్ 29 ప్రభాతవార్త*



వంగపల్లి నుండి ఇప్పగూడ వరకు డ్యూటీ లోనూ ఏ రిమార్కు లేకుండా సెక్షన్ లోని సెక్షన్ ఫీడ్యు ఇన్చార్జిగా రైల్వే ట్రాక్ సమర్థవంతంగా అంకిత భావంతో నిధులను నిర్వహించిన 69వ అతి విశిష్ట రైల్వే సేవ పురస్కారానికి 2024 కు ఎంపికైన స్టేషన్ఘన్పూర్ గట్టు కుమారస్వామి గౌడ్ వందే భారత్ రైలు బండి ట్రాక్ లో 120 స్పీడును వారు చేసే ప్రయత్నాలను గుర్తించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన అమృత్ మహోత్సవం భాగంలో ఈ అవార్డును రైల్వే జీఎం అరుణ్ జైన్ అందజేసి అభినందనలు తెలియజేశారు

# మార్కెట్ యార్డు వద్ద డ్రైనేజి కాలువ తీశారు,నిర్మాణం మరిచారు

## రేషన్ బియ్యం సరఫరా చేయడంలో తీవ్ర జాప్యం

*చౌటుప్పల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ముందు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా తీసిన డ్రైనేజి కాలువ నిర్మాణంలో జాప్యం మూలంగా రైతులు, ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులకు గురౌతున్నారు. ఆర్టీసి బస్టాండ్ ముందు యూ టర్న్ తీసుకున్న వాహన దారులు, ప్రయాణికులు వ్యవసాయ మార్కెట్ యార్డు వద్దనే సర్వీసు రోడ్డులోకి రావాల్సి వస్తుంది. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ యార్డులోని సివిల్ సప్లై గోదాం ఉంది. గోదాం నుంచి చౌటుప్పల్, నారాయణపురం, భూదాన్‌పోచంపల్లి మండలాలకు చెందిన ప్రభుత్వ రేషన్ షాపులకు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలు, వసతి గృహాలకు బియ్యం సరఫరా చేయడం జరుగుంతుంది. ఈ డ్రైనేజి కాలువ తీసి పనులు చేపట్టడంలో జాప్యం జరుగడంతో రేషన్ షాపులకు తరలించాల్సిన బియ్యం ఇప్పటి వరకు



30 శాతం వరకు జరిగిందని, మిగతా 70 శాతం షాపులకు జనవరి 1వ తేదీ లోపు చేరవేయాల్సి ఉంది. కానీ భారీ లోడుతో వెళ్తున్న బియ్యం లారీలు కాలువ సంపూర్తి నిర్మాణంతో ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని కాలువ నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలని పట్టణ వాసులు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతు సంక్షేమమే సహకార సంఘం లక్ష్యం

*చౌటుప్పల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడంలో సహకార సంఘం నిరంతరం పాటుపడుతుందని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ సహకార సంఘం సమావేశం అధ్యక్షులు చింతల దామోదర్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సంఘం వ్యాపార లావాదేవీలు, సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన వరి ధాన్యం కొనుగోళ్ల వివరాలను సంఘం కార్యదర్శి యరుకల రమేష్‌గౌడ్ చదివి వినిపించారు. సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాములు, రైతుల సమావేశ మందిరం, సంఘం కార్యాలయ భవనాలను నిర్మించాలని కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది. ఇప్పటి వరకు 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసి



వాటి ద్వారా 137023 క్వీంటాళ్ల వరి ధాన్యంను 1486 మంది రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సం.ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు చెన్నగోని అంజయ్యగౌడ్, డైరెక్టర్లు గుండెబోయిన రూపమ్మ మల్లయ్య, క్రిష్ణ, పబ్బతి వెంకటేశం, దొడ్డి శ్రీశైలం, దుబ్బాక శశిధర్‌రెడ్డి, బాతరాజు సాయిలు, బాలరాజు తదితరులున్నారు.

## అయ్యప్ప స్వామి సన్నాదానంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా ఆదివారం 39వ రోజులో భాగంగా కేసిడి సత్యనారాయణరెడ్డి-రజని దంపతుల కుమారుడు సంతోష్‌రెడ్డి, తేజస్‌రెడ్డిలు, సందగళ్ల నాగరాజు, తల్లి రత్నమ్మలు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఐతరాజు శ్రీనివాస్, సవ్వోజు మల్లేశం, కళ్లెం నాగరాజు,



బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, పాశం భరత్, పబ్బ శ్రీకాంత్, మలిగె రవి, పొల్దాదాస్ రాజు, ఉష్కాగుల శ్రీశైలం, దేశగోని రాజు, మేకల అనిల్, మీసాల శ్రీకాంత్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, మోహన్ కృష్ణ, మాదగోని స్వామి, అందోజు సన్నిద్‌చారి, హర్ష, మణికంఠ తదితరులున్నారు.

### బాలక్రిష్ణ గురుస్వామిని పరమార్శించిన బిజెపి నాయకులు

*చౌటుప్పల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

గోరక్షణకై కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేస్తూ చౌటుప్పల్‌కు వచ్చిన బాలక్రిష్ణ గురుస్వామి అస్వస్తతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలక్రిష్ణ గురుస్వామిని మాజీ పార్లమెంట్ సభ్యులు డా॥బూర నర్సయ్యగౌడ్ ఆదివారం కింగ్స్ ఆస్పత్రిని సందర్శించి పరమార్శించారు. బిజెపి నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, దూడల భిక్షం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, యాదయ్య, జంగయ్య, వెంకటేశం, భాస్కర్, వంశీ, వెంకటేశం, దుర్గయ్య తదితరులున్నారు.


## గోదాదేవి అమ్మవారికి శాస్త్రోక్తంగా లక్ష తులసి కుంకుమార్చన పూజలు

*హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

ధనుర్మాసోత్సవాల సందర్భంగా మండలంలోని బూరుగడ్డ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శాల్మలీకంద గోదా సమేత ఆదివరాహ నరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానంలో ఆదివారం గోదాదేవి అమ్మవారికి లక్ష తులసి, లక్ష కుంకుమార్చన , వడి బియ్యం (సారె బియ్యం), ప్రత్యేక పూజలు అర్చనల కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా జరిపారు. ఎ వేకువజామున సుప్రభాత సేవ ప్రాతఃకాలార్చనలతో ఆరంబించి అష్టోత్తర శతనామావళి, స్వామి అమ్మవార్లకు ,ఆల్వార్లకు మంగళ శాసనము లు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి పద్నాలుగవ పాశురం విన్నవించారు. దేవాలయం ప్రాంగణంలో పల్లకి సేవ జరిపారు . సాయంత్రం వికాస తరంగిణి భక్తబృందం సభ్యులు, మహిళ భక్తులు విష్ణు సహస్రనామాలు పఠించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, పాలకవర్గ సభ్యులు , అర్చకులు ముదుంబై హరీష్ కుమారాచార్యులు , మాజీ సర్పంచ్ రాధికా అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, మంత్రిప్రగడ లక్ష్మి వెంకటేశ్వరరావు, గిరిజ , దొంతగాని పుల్లయ్య , విజయ, ఈవో ఎంపీ లక్ష్మణరావు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిగూడెంలో దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఆదివారం మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధయ క్షులు జాజుల శ్రీనివా స్‌గౌడ్, కాసుల వెంకటేశ్వర్లు, కనకల శ్యామ్, చలమల్ల నర్సింహారె డ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొని ఆవిష్కరించారు. వేడుకల్లో నర్రి స్వామి, దోనూరి వీరారెడ్డి, నర్రి నర్సింహా, గొరిగె రాజు, సెల్వోజి నరసింహా, రాజు, రామలింగం, ఎట్టయ్య, నారాయణ, లింగస్వామి, నర్రి ఐలయ్య, వెంకన్న, మల్లయ్య, వెంకటయ్య, ఆంజనేయులు, మల్లేశం, లింగసా ్వమి, జంగయ్య, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, బ్యాంకు చైర్మన్ తదితరులున్నారు




## ఐఎన్‌టియుసి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షునిగా గణేష్‌కుమార్

*చౌటుప్పల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

చౌటుప్పల్ ఐఎన్‌టియుసి మున్సిపాలిటీ అధ్యక్షునిగా ముత్యాల గణేష్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో నియామక పత్రాన్ని అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు జి.సంజీవరెడిడ, ప్రధాన కార్యదర్శి నాగన్నగౌడ్,బోయ రామచంద్రం, సామకూర రాజయ్య, సుర్వి నర్సింహాగౌడ్, పెద్దగోని రమేష్‌గౌడ్, చింతల సాయిలు తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల సత్తయ్య, జానీబాబు, ఆవుల ఏసు, హరీష్, బడేసాబ్, శ్రీనివాస్, చాంద్‌పాషా, దొనకొండ కృష్ణ, జనార్ధన్, మణిచరణ్, కంచర్ల జంగయ్య తదితరులున్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఏర్పడి 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పట్టణంలో కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ నిరంతరం కార్మికుల హక్కుల సాధన, వారి న్యాయమైన సమస్యల పోరాటాలకై నిరంతరం పాటుపడుతున్న సంఘం భవన నిర్మాణ కార్మిక సంఘం అన్నారు. ఈ కార ్యక్రమంలో మన్సిపాలిటీ అధ్యక్షులు గుణమోని రాములు, ప్రధాన కార్యదర్శి కలకుంట్ల శివకుమార్, లక్కారం అధయ క్షులు లందగిరి వెంటకయ్య, లందగిరి యాదయ్య, తంగెడపల్లి కమిటీ అధ్యక్షులు ఎర్నం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జువ్వి యాదయ్య తదితరులున్నారు.

## డిటెన్షన్ విధానాన్ని వెంటనే విరమించుకోవాలి

*చౌటుప్పల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 5,8వ తరగతుల్లో డిటెన్షన్ విధానాలను అమలు చేయాలని చూస్తుందని, వెంటనే తమ నిర్ణయాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ డిమాండ్ చేశారు. చిన్నకొండూరు గ్రామ కార్యదర్శి చింతల మణికంఠ అధ్యక్షతన పిక్నిక్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ విద్యా వ్యవస్థకు వత్తాసు పలుకుతూ ప్రభుత ్వ విద్యా వ్యవస్థను తూట్లు పొడిచేలా ఐదు, ఎనిమిదో తరగతిలో డిటెన్షన్ విధానాన్ని తీసుకువస్తున్నారని, దాన్ని వెంటనే మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, చింతల సుదర్శన్, పల్లె మధుకృష్ణ, చీమకండ్ల కిషోర్‌చెరుకు లక్ష్మమ్మ, రాబోతు పద్మ, మహేష్, జయంతు, నరసింహా, సిద్దు, అభినవ్ భాను, రాజు, అఖిల్ తదితరులున్నారు.

## యూత్ కాంగ్రెస్ ర్త్రాష అధ్యక్షున్ని కలిసిన పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్

*చౌటుప్పల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఘన విజయం సాధించిన జక్కిడి శివ చరణ్‌రెడ్డిని ఆదివారం హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేయడంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, తాను నిత్యం ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానన్నారు.



# కొత్తరోడ్డుపై ప్రమాదకరంగా ఏర్పడ్డ గోతులు

## నాసిరకం పనులతో రోడ్డు పనులు అస్తవ్యస్తం

## నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

రామన్నపేట, డిసెంబరు29 ప్రభాతవార్త

"పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణసంకటం"లా మారింది రోడ్డు గుత్తేదారుల అక్రమాలతో ఇక్కడి ప్రయాణికుల పరిస్థితి. మండల కేంద్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా సంబంధిత అదికారుల పర్యవేక్షణ కొరవడటంతో అవి పూర్తిగా



దుర్వినియోగమైన పరిస్తితి ఇక్కడ అందరికీ అర్థమయ్యేల కనబడుతుంది. కాగా 8.5కోట్ల రూపాయలతో భువనగిరి, చిట్యాల వైపుకు వెళ్ళే ప్రధాన రహదారిని విస్తరణలో భాగంగా పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలు నుండి సిరిపురం వైపుకు వెళ్ళే దారి వరకు ఏర్పాటు చేసిన రోడ్డు పనులు సంవత్సరం క్రితం ప్రారంభించారు. నాటి నుండి గుత్తేదారు చేతివాటం అడుగడుగునా స్పష్టం అవుతూనే ఉన్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని ప్రయాణికులు వాపోతున్నారు. వారి నిర్లక్ష్యపూరిత పనుల ఫలితమే నేడు అడుగడుగునా ప్రమాదాలు పొంచి ఉండి ప్రయాణికుల పాలిట యమపాశాలుగా తయారయ్యాయి. రోడ్డు నిర్మాణపు పనులు చేపట్టి ఏడాది గడవకముందే స్థానిక రైల్వేస్టేషన్‌కు వెళ్ళే దారిలో ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. ఈ పనులపై వార్త దినపత్రిక హెచ్చరిస్తున్నా అధికారులు ఈ కొత్త రోడ్డుకు తూతూ మంత్రంగా మరమ్మత్తు పనులు చేపట్టి చేతులు దులుపుకోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రోడ్ల భవనాల శాఖ ఉన్నతాధికారులు ఈ నాసిరకం రోడ్ల పనులపై పూర్తి విచారణ చేసి బాధ్యులపై చర్యలు చేపట్టి ఈ రోడ్డుపై ప్రమాదాలు జరుగకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

# ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెద్ద అడిశర్లపల్లి,29 డిసెంబర్ ప్రభాతవార్త :

గుడి పల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 200102 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని గుడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించు కున్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200102 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ తోటి స్నేహితులతో కలిసి వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను పిలిచి స్వాగతించి పూలదండలు, శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేసి గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 22 సంవత్సరాల తర్వాత మేము స్నేహితులందరము కలిసి చదువుకున్న పాఠశాలలో గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం పాత రోజులను సంతోషకరమైన, బాధాకరమైన, విషయాలను, గుర్తుచేసుకొని మాట్లాడుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.సరిగ్గా 22 ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు.విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. సుమారు 80 మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని వారి ముఖాల్లో వెలుగులు నిండాయి.ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

పెద్దవూర, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కర్నాటి వినోద్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ అల్లిపెద్ది రాజు యాదవ్, పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ రవికుమార్ నాయక్, కేవీబీఆర్ యువసేన నాయకులు రవీందర్ రెడ్డి, ఉదయ్ కిరణ్, మేకల అనిల్, డైమండ్ బ్రదర్స్, కోటి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కారు బైక్ ఢీ వ్యక్తికి తీవ్ర గాయాలు

భీమదేవరపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త:

రాంనగర్ గ్రామ ప్రధాన రహదారి పై ద్విచక్ర వాహనం ను కారు ఢీకొట్టింది. ఆదివారం రోజున ముదుకునూరు ఎస్ఐ సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం జనగాం జిల్లా చెల్పూర్ గ్రామానికి చెందిన కందల మధు తన వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రాంనగర్ గ్రామాన ప్రధాన అర్ధారిపై కారు ఢీకొట్టడంతో విరిగి తలకు తీవ్ర గాయాలు కావడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి 108 ద్వారా ప్రథమ చికిత్స చేసి తరలించడం జరిగిందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు



# స్కూల్ మేట్స్ కలయిక

భీమదేవరపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో 25 సంవత్సరాల తర్వాత



స్కూల్ మేట్స్ కలుసుకున్నారు. శనివారం రోజున ఎస్ కే డి ఆర్ పాఠశాల1998=99 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు తో పాటు ఆనాడు విద్యను బోధించిన ఉపాధ్యాయులు కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుని ఆనందంగా ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరభద్రయ్య కోటి రాజయ్య సంపత్ సారయ్య తదితరులు పాల్గొన్నారు

# అధికారులు అప్రమత్తమై ప్రజలకు రక్షణకల్పించాలి

## -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

పులులు సంచరిస్తున్న నేపథ్యంలో అధికారులు తక్షణ చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను రక్షించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లి, నర్సంపేటరూరల్, ఖానాపురం మండలంలో వివిధ గ్రామాలలో పులులు సంచరిస్తున్న ప్రదేశాలలో గ్రామస్తులతో అధికారులతో మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గంలోని గత మూడు రోజులుగా ఖానాపూర్ నర్సంపేట రూరల్ మండలం, నల్లబెల్లి మండలంలో వివిధ గ్రామాలలో కన్నారావుపేట, రుద్రగూడెం కొండాయిల్‌పల్లి, నర్సంపేట రూరల్ మండలంలోని రాజుపేట, జంగాలపల్లి తండా ఇప్పలతండా గ్రామాలలో, ఖానాపూర్ మండలంలో డబ్బీర్‌పేట, కీర్యతండా గ్రామాలలో పులి సంచరిస్తున్నట్లుగా ఫారెస్ట్ అధికారులు పులులు అడుగులను గుర్తించి నిర్ధారించారు. పుల్లులు సంచారంతో నియోజకవర్గంలోని గ్రామాలలోని ప్రజలు భయాందోళనలకు గురి అవుతుందన్నారు. వ్యవసాయ పనులు చేసుకోవడానికి బయటకు వెళ్లలేక రైతులు, రైతు కూలీల ప్రాణభయంతో ఆందోళన చెందుతున్నారన్నారు. పులి అడుగులను గుర్తించిన గ్రామస్తులు తమ యొక్క పశువులకు వారి యొక్క ప్రాణాకు ముప్పు ఉన్నట్లుగా బయపడుతున్నారు. స్థానిక నాయకులతో కలిసి నేడు పులు సంచరిస్తున్న గ్రామాలలో రుద్రగూడెం పెద్దతండ, పులిగేనా బొడులో తిరుగుతూ గ్రామ ప్రజలకు ధైర్యాన్ని కల్పించారు. అనంతరం ఎఫ్ఆర్‌వో, ఫారెస్ట్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. గూగూల్ మ్యాప్, డ్రోన్ కెమెరాల ద్వారా పులుల సంచారాన్ని గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపిపి, మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# యాదాద్రి జిల్లా వెలమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

రామన్నపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం రామన్నపేటలోని జె. పి గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ పనకంటి భాస్కర్ రావు అధ్యక్షతన



జరిగిన ఈ కార్యక్రమంలో య.యల్.సి. తక్కళ్లపల్లి రవీందర్ రావు, సిర్పూర్ కాగజ్‌నగర్ శాసన సభ్యులు పాల్వాయి హరీష్ లు హాజరై ప్రసంగించారు. రవీందర్ రావు మాట్లాడుతూ వెలమలు ఎక్కడ ఉన్నా ఇతర కులస్తులను గౌరవించే విధంగా, సహాయపడే విధంగా ఉంటారన్నారు. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ వెలమలెక్కడున్నా కూడా ధైర్యంగా సాహసోపేతంగా ఉంటారని ఇతరులకు సహాయపడే విధంగా ఎంత ఖర్చైనా చేసి మన దగ్గర డబ్బులు లేకున్నా కూడా ఇతరులకు సహాయపడే విధంగా ఉంటారని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పొనుగోటి కృష్ణా రావు, నల్లగొండ వెలమ సంఘం అధ్యక్షులు గోన మోహన్ రావు, ఏకాంబరరావు, మాజీ యంపిటిసి మదూరి జ్యోతి, పొనుగోటి లోకేశ్వరరావు, సంధినేని ప్రభాకర్ రావు, పెండ్యాల వెంకటేశ్వరరావు గారు గోన వెంకటేశ్వరరావు, గోన ప్రభాకర్ రావు, గోన శ్రీధర్ రావు, రామలింగరావు పాల్గొన్నారు.

# కూలీలతో కలిసి నాట్లు వేసిన ఎమ్మెల్యే సామేలు

అడ్డగూడూరు, డిసెంబర్ 29 ప్రభాత వార్త:

రైతు బిడ్డగా రైతుల సమస్యలతో పాటు నియోజకవర్గ ప్రజల సమస్యలు



తెలుసుకోవడంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఎప్పుడూ ముందే ఉంటారు. ఎమ్మెల్యే హోదాను పక్కనపెట్టి అధికారిక కార్యక్రమాలతో బిజీ ఉన్నా ప్రతి ఏటా రబీ, ఖరీఫ్ వరి నాట్లు, కోతల సమయాల్లో కూలీలతో ఆయన కలిసిపోతారు. ఆదివారము ధర్మారం గ్రామంలో ఎమ్మెల్యే తన కౌలు వ్యవసాయ భూమిలో కూలీలతో కలిసి నారు పంచి, నాట్లు వేసి మహిళ కూలీలను ఉత్సాహపరిచారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ

రామన్నపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త :

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాల కిషన్ భార్య పూస సుభాషిని ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గంగుల రాజిరెడ్డి, కునూరు సాయి కుమార్, గుత్త నర్సి రెడ్డి, పిట్టా వెంకట్ రెడ్డి, బంధారపు వెంకటేష్, పబ్బు మచేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలన
## జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

భువనగిరి డిసెంబర్ 29 ప్రభాతవార్త :

నేడు జిల్లా పరిధిలో ఉన్న 658 ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం అమలు తీరును,జిల్లా అధికారులు, జిల్లా ప్రత్యేక అధికారులు, మండల అధికారులు పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు . పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు వంట చేస్తున్న విధానాన్ని పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. మంచినీరు, వంట పాత్రలు, పరిసర ప్రాంతాలు, నాణ్యత ప్రమాణాలు పాటించడం జరుగుతుందా లేదనని జిల్లా స్పెషల్ అధికారులు, మండల అధికారులు పరిశీలించనున్నారు. మధ్యాహ్నం భోజనాన్ని పథకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కమిటీ పర్యవేక్షించడం జరుగుతుందా, వండిన వంటను రుచి చూసి విద్యార్థులకు వడ్డించడం జరుగుతుందనని స్వయంగా అధికారుల బృందం తెలుసుకుంటుందన్నారు. సోమవారం పరిశీలించగా మిగిలిన పాఠశాలలను మంగళవారం పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, హాస్టల్లో చదువుతున్న పిల్లలకు, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెల్త్ చెకప్ లు నిర్వహించడం జరుగుతుందని, డాక్టర్స్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి , స్క్రీనింగ్ అనంతరం విద్యార్థులకు ఏమైనా పెద్ద అనారోగ్య సమస్యలు ఉంటే హాస్పటల్ కు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే మందులు ఇవ్వడం



జరుగుతుందన్నా రు. జిల్లా లో 85 హాస్టల్స్ లో రాత్రి నిద్రలో భాగంగా జిల్లా అధికారులు,ప్రత్యేక అధికారులు, మండల అధికారులు హాస్టల్ కు వెళ్లి రోజు వారి మెనూ చార్టును పరిశీలించి, మెనూ ప్రకారం వంట చేయటం జరుగుతుందా లేదా అని, వండుతున్న వంటశాల పరిశీలించి,నాణ్యతప్రమాణాలు పాటిస్తున్నారా లేదనని,పరిసరాలు శుభ్రంగా ఉన్నాయని లేవనని పరిశీలించనున్నారు. జిల్లా యంత్రాంగం మొత్తం వారి వారికి కేటాయించిన హాస్టల్స్ లలో రాత్రి నిద్ర కార్యక్రమంలో పాల్గొననున్నారని , జిల్లా కలెక్టర్, రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల కలెక్టర్, జిల్లా స్థాయిలో ఉన్న అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల అధికారులు సోమవారం సాయంత్రం వారికి కేటాయించిన హాస్టల్స్ లో రాత్రి నిద్ర చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## మరమ్మతులన్నింటిని జనవరి15 లోపు పూర్తి చేయా లి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 29

ఆదివారం సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వెనకవైపు నిర్మిస్తున్న నల్గొండ అర్బన్ కాలనీలోని ఇండ్లను తనిఖీ చేశారు. ఇది వరకే నిర్మించిన ఇళ్లలో చిన్న చిన్న రిపేరీలకు సంబంధించి అంచనాలను రూపొందించి జనవరి 15 లోపు పూర్తి చేయాలని అన్నారు. అలాగే అర్బన్ కాలనీలో మోలిక వసతులకు సంబంధించి తాగునీటి



సరఫరా, మరియు మురుగునీటి పనులు,విద్యుత్తు తదితర పనుల న్నింటిని పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా ఈ కాలనీలో సుమారు 550 గృహాలు జి ప్లస్ టు మోడల్ లో నిర్మిస్తున్న విషయం తెలిసిందే .ఈ సందర్భంగా అధికారులు ఇదివరకే నిర్మించిన ఇండ్లను బ్లాకుల వారిగా చిన్న చిన్న డ్యామేజీల మరమతులను పరిశీలించారు.మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి గృహ నిర్మాణం పీడీ రాజకుమార్, పంచాయతి రాజ్ ఎస్ ఈ తిరుపతయ్య, ఈ ఈ పిఆర్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



# గ్రామ పంచాయతీ కార్యదర్శులపై పనిభారం

### ...సర్వే పనులతో సతమతం
### ...గ్రామ పంచాయతీ నిధులు రాక తప్పని అవస్థలు

మోతె,డిసెంబర్29,ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం,జిపీలను ఆదర్శంగా హరత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు.గ్రామ సమస్యలను పరిష్కరిస్తూ ముందుకెళుతున్న కార్యదర్శుల బతుకులు మాత్రం భారంగా మారాయి. ప్రధానంగా వారికి ఆర్థికపరమైన అంశాలు అప్పగించడంతో అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.కాగా జనవరి30తో గ్రామల్లో సర్పంచ్‌ల పాలన పూర్తయిన తరువాత స్పెషల్ ఆఫీసర్లకు ఫిబ్రవరి 1నుంచి పాలన బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. కాగా స్పెషల్ ఆఫీసర్లు నామమాత్రంగా విధులు నిర్వర్తించడంతో కార్యదర్శులపైనే పని భారం పడుతోంది.ఆపై బిల్లులన్నీ పెండింగ్ ఉండటంతో వారికి తలనొప్పిగా మారింది.మోతే మండలంలో 29గ్రామపంచాయతీలు ఉన్నాయి.కాగా స్టేట్ ఫైనాన్స్ కమీషన్(ఎస్ఎఫ్‌సి) 15వ ఆర్థిక సంఘం నిధులపైనే ఆధారపడి గ్రామపంచాయతీ పాలన కొనసాగుతుంది.15వ ఆర్థిక సంవత్సరం నిధులు విడుదల కాకపోవడంతో ఆర్థిక భారంపడి అప్పులపాలవుతున్నామని కార్యదర్శులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**రోజువారీ కార్యక్రమాలతోనే బిజీబిజీ:**

పంచాయతీ కార్యదర్శులు రోజువారీ పనులతో నిత్యం తీరికలేకుండా ఉంటున్నారు. గ్రామాల్లో మంచినీటి సరఫరా,వీధిదీపాలు,పైప్‌లైన్ లీకేజీ మరమ్మత్తులు,డ్రైనేజీల పూడిక తీత,తదితర పనులతోపాటు ఇంటిపన్నులు వసూలు చేయాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఉంది.వీరికి అదనపు పనులు అప్పగించడంతో ఇంటి పన్నుల వసూళ్లకు అంతరాయం కలుగుతుంది. ఇంటిపన్నులు వసూలు అయితేనే పారిశుధ్య కార్మికులకు,ఇతర సిబ్బందికి వేతనాలు చెల్లించేది.సిబ్బంది వేతనాలు ఇవ్వడానికి ఇబ్బంది పడాల్సి వస్తోందని పంచాయతీ కార్యదర్శులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామపంచాయతీలకు రాని నిధులు:**

గతంలో గ్రామపంచాయతీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు వచ్చేవి.వాటితో పలు అభివృద్ధి పనులు చేపటేవారు.సర్పంచుల పదవీకాలం పూర్తయిపోవడంతో గ్రామాల్లో పాలకవర్గం లేదు.దీంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కూడా ఇవ్వడంలేదు.గ్రామపంచాయతీలు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి.గత సంవత్సర కాలంగా ఒక్కసారి మాత్రమే నిధులు వచ్చాయి.గ్రామ పంచాయతీలకు స్టేట్ ఫౌనాన్స్ కమీషన్,15వ ఆర్థికసంఘం నిధులు వచ్చేవి.ప్రస్తుతం ఆ నిధులు రాకపోవడంతో జనరల్ ఫండ్‌ను వేతనాలకు,ఇతరవాటికి వినియోగిస్తున్నారు.ప్రతి నెల ఇంటిపన్నులు వసూలు చేసి ఎంతో కొంత సిబ్బందికి జీతాలు ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.సిబ్బంది జీతభత్యాలతోపాటు వీధిదీపాలు,తాగునీటి సరఫరాకు వినియోగించే విద్యుత్ మోటార్ల బిల్లులను జిపి చెల్లించాల్సి ఉంటుంది.ప్రభుత్వం నిధులు విడుదల చేసినా అందులో అధిక భారం విద్యుత్ బిల్లుల చెల్లింపనకే పోతుంది.గ్రామ పంచాయతీల్లో నిధులు లేకున్నా ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిందే.దీంతో పంచాయతీ కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడంలేదు.

**ప్రభుత్వం ఎంపిడబ్ల్యూఎస్‌కు నేరుగా వేతనాలు వేయాలి:**

గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్స్ (ఎంపిడబ్ల్యూఎస్)లకు ప్రభుత్వం నేరుగా వేతనాలు అందజేస్తే గ్రామ పంచాయతీలకు భారం తగ్గుతుంది.పంచాయతీలలో కారోబార్,ఎలక్ట్రిషియన్,ట్రాక్టర్ డ్రైవర్,వాటర్‌మెన్,పారిశుధ్య సిబ్బందికి వేతనాలను ప్రస్తుతం జీపీ జనరల్ ఫండ్‌నుంచి చెల్లిస్తున్నారు.ప్రభుత్వం ఇటీవల మల్టీపర్పస్ వర్కర్స్ డాటాను తీసుకుంది.వారి వేతనాలను వారి ఖాతాల్లోనే నేరుగా జమచేస్తే గ్రామ పంచాయతీలపై ఆర్థికభారం తగ్గుతుంది.గ్రామాల్లో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగాలన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీపీలకు నిధులు మంజూరు చేయాలి. అంతేకాకుండా గ్రామపంచాయతీలో పని చేసే పంచాయతీ కార్యదర్శులకు,ఇతర సిబ్బందికి అదనపు బాధ్యతలు కల్పించకుంటే వారు ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు ఆస్కారం ఉంటుంది.




## వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

మేళ్లచెరువు డిసెంబర్ 29 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతి అర్చన, పుణ్యాహవచనం, పలు రకాల పూలతో స్వామివారి, అమ్మవార్లకు పుష్పాలంకరణ, పట్టు వస్త్రాలంకరణ సమర్పణ, జిలకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, పల్లకీ సేవలు, దైవనామ స్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఒరుగంటి నరిసింహారావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్,
సూర్యాపేట రూరల్,
అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364